జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## నేను సైతం..



- పేదల ఇళ్ల నిర్మాణానికి స్థల వితరణకు ముందుకొచ్చిన వృద్ధురాలు నరిశెట్టి రాజమ్మ
- అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:** పేదల కోసం ప్రభుత్వం నిర్మించే ఇళ్లకు స్థలం వితరణ చేసేందుకు సత్తెనపల్లికి చెందిన ఓ వృద్ధురాలు ముందుకొచ్చారు. తమ గ్రామంలోని 15 పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తే అందుకు తాను తన సొంత స్థలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, కమ్మవారిపాలెంకు చెందిన నరిశెట్టి రాజమ్మ సోమవారం సచివా లయంలో సీఎం చంద్రబాబును కలిసి వరద బాధితుల సహాయార్థం చెక్కు అందించేందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో తమ గ్రామంలో ఇళ్లు లేని పేద

మిగతా.. 2లో

### పీచే 'మూడ్'

# 'సై' నుంచి 'నై' వరకూ



- తల్లి-చెల్లితో యుద్ధంలో జారిపోతున్న జగనన్న
- షర్మిలతో యుద్ధం చేయలేక చేతులెత్తేసిన జగన్
- 'ఘర్ ఘర్ కీ కహానీ'కి ఫుల్‌స్టాప్ పెట్టాలని వైసీపీ నిర్ణయం
- ఆస్తుల పంచాయితీ రచ్చ ఆపేద్దామని కార్యకర్తలకు పిలుపు
- కోర్టులోనే తేల్చుకుందామని హితవు
- విజయసాయిరెడ్డి ప్రకటనే ఇక ఆఖరిదా?
- ఎన్నికల ముందు సిద్ధమా అంటూ విపక్షాలకు సవాళ్లు
- ఇప్పుడు యుద్ధం వద్దంటూ హితవచనాలు
- షర్మిలతో పోరాటంలో జగన్ వెనుకబడుతుండటమే కారణమా?
- మహిళలు ఆమె వైపే ఉన్నారని గ్రహించిన తర్వాత దిద్దుబాటుకు దిగారా?
- వైసీపీ నేతలు విమర్శలు ఆపినా షర్మిల మౌనంగా ఉంటారా?
- ఒకవేళ షర్మిల మౌనం వహిస్తే ఆమెపైనా అనుమానాలు వచ్చే అవకాశం
- ఇప్పటిదాకా మహిళల మద్దతు తల్లి-చెల్లికే
- ఇక జగన్‌తో జంగ్ ఆపేస్తే అన్నా-చెల్లి రాజీపడ్డారన్న సంకేతాలు
- దానితో షర్మిల ఇమేజ్‌కి డామేజీ



(మార్తి సుబ్రహ్మణ్యం)

ఐదునెలల క్రితం వరకూ అన్న పిలుపే ప్రభంజనం. విపక్షాలను 'సిద్ధమా' అంటూ తొడగొట్టి సవాలు విసిరిన సింహం అది. 'సిద్ధం' నిలువెత్తు ఫ్లెక్సీలు కట్టించిన సీమ సింహంలో, ఇప్పుడు సమరోత్సాహం నీరసించింది. 'కొట్లాటలు ఎందుకులేప్పా.. కోర్టులో చూసుకుందాము మీ పెతాపము.. నా పెతాపమూ' అన్న రాజీ స్వరం, సింహం గొంతులో తొంగిచూస్తోంది.

మహామహులకే సమాధానం చెప్పిన అన్నయ్య సింహం.. పాపం చిట్టి చెల్లెలు సంధిస్తున్న ప్రశ్నలు.. విప్పుతున్న ఆస్తుల గుట్టును భరించలేని సీమ సింహం, చివరాఖరకు 'మనకొద్దీ పంచాయతీ. కోర్టులో చూసుకుందాం. ఇక మీరూ గమ్మునుండండి" అని తన పరివారానికి.. తెల్లజెండా ఊపిన ధీరుడి బేలతనం చూసి, జగనాభిమానులు హాశ్చర్యపోతున్నారు. ఘర్‌ఘర్‌కీ కహానీ అని చెప్పిన జగనన్న, ఆ కహానీ ఏదో కోర్టుకే చెబుదామని డిసైడయిన, మడమతిప్పని వీరుడి 'మడమతిప్పిన' వైనం. ఇదీ.. పులి, సింహంగా అభిమానులతో జయజయ ధ్వానాలు అందుకునే వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ లేటెస్టు విషాదం.


'వైఎస్సార్ కుటుంబంలోని వ్యక్తిగత అంశాలను రచ్చకీడ్చి పార్టీ అధ్యక్షుడు జగన్ ప్రతిష్ఠ దెబ్బతీయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ వ్యవహారం కోర్టుల్లో ఉంది. వాదనలేమైనా అక్కడే చేసుకునే వెసులుబాటు ఉన్నందున, దీనికి ఇక్కడితో ముగింపు పలకాలని పార్టీ భావిస్తోంది" ఇదీ... వైసీపీ నాయకత్వం కార్యకర్తలకు ఎక్స్ వేదికగా ఇచ్చిన పిలుపు.



ఈ విషయంలో జగన్, చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు కనిపిస్తోంది. ఎంపి విజయసాయిరెడ్డితో తన చెల్లిని పాముతో పోల్చి, షర్మిలకు జగన్ ఏమేమి ఇచ్చారన్న జాబితా చెప్పించారు. అసలాంటి చెల్లెలు ప్రపంచంలోనే ఉండరని తిట్టిపోయించారు. ఆమెను విశ్వాసఘాతకురాలిగా చూపించారు. విజయసాయిరెడ్డి ప్రెస్‌మీట్ అయిన తర్వాతనే, వైసీపీ తెల్లజెండా ఎగరవేస్తున్నట్లు ట్వీట్ చేయడం ప్రస్తావనార్హం.

అంటే ఇకపై పీసీసీ చీఫ్, జగన్ సోదరి వైఎస్ షర్మిలారెడ్డికి సంబంధించిన ఆస్తుల

మిగతా.. 2లో



## మీరు రాక మాకెంతో సంతోషం!

- ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టండి
- అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలం
- రాస్ పెరోట్ జూనియర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భేటీ




డల్లాస్‌లో పెరోట్ గ్రూప్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం

**డల్లాస్ (యుఎస్ఏ)మహానాడు:** పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డల్లాస్ లో భేటీ అయ్యారు. పెరోట్ జూనియర్ రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, డాటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో విభిన్న పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో ఆయన అగ్రగామిగా ఉన్నారు. అలయన్స్ టెక్సాస్‌తో సహా యునైటెడ్ స్టేట్స్‌లోని కొన్ని విజయవంతమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో పెరోట్ కీలక భూమిక వహించారు. 27,000 ఎకరాల మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ అలయన్స్ టెక్సాస్‌ను అభివృద్ధి చేయడంలో రాస్ పెరోట్ జూనియర్ విశేషమైన గుర్తింపు పొందారు. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్ ఏవియేషన్

మిగతా.. 2లో

## అభిమాన నేతకు తీపి జ్ఞాపిక!

- ఆనందంతో పొంగిపోయిన చంద్రబాబు






**అమరావతి, మహానాడు:** తన అభిమాన నాయకుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. తన స్వహస్తాలతో గీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో ఆయన ఆనందంతో మురిసిపోయారు. "సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు లాస్యను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.



### నీ మంత్రులు, నీ తమ్ముళ్లకు

## ఇదే దందానా?

- హైడ్రాతో ఆర్థిక మంత్రికి ఏంటి సంబంధం?
- ఐదు మంది బిల్డర్ల పేరు చెబుతాడు
- ఎందుకిదంతా? బ్లాక్ మెయిల్ దందానా?
- ఇది ఆత్మహత్య కాదు..హైడ్రాతో రేవంత్ చేయించిన హత్య
- నీ అన్నకు మాత్రం ఎఫ్టీఎల్‌లో ఉన్న ఇల్లుకు నోటీసులిస్తారా?
- బిల్డర్లను బెదిరించి వాళ్ల దగ్గర దందా చేసి చందాలు తీసుకోవటానికా?
- కూకట్‌పల్లిలో బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


**హైదరాబాద్,మహానాడు:** హైడ్రా కూల్చివేతల భయం కారణంగా కూకట్ పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా.. 2లో

## స్వాములతో వెం'కయ్యం'

- టీటీడీ ఏఈఓ వెంకయ్య చౌదరితో ధర్మం గాడితప్పుతోంది
- ఆయన స్వామీజీలను అవమానించారు
- వైసీపీ హయాంలోనే స్వాములకు బోలెంత గౌరవం
- వెంకయ్య చౌదరితో భక్తులకు నిరాశ
- అర్జంటుగా ఆయనను మార్చేయండి





- సర్కారుకు శ్రీనివాసానంద సరస్వతి సూచన
- ఐదేళ్ల జగన్ పాలనపై తిరగబడ్డ తొలి పీఠాధిపతి శ్రీనివాసానంద
- ఎన్నికలకు ముందు కూటమికి ఆశీస్సులు
- ఆయన ఆరోపణలు ఖండించిన టీటీడీ
- ఆయన 50మంది స్వామీజీలకు బ్రేక్‌దర్శనం అడిగారు
- కుదరదన్నందుకే చౌదరిపై ఆరోపణలని వివరణ
- వివాదంలో వెంకయ్యచౌదరి వ్యవహారశైలి

2లో..




### 'ఈవీ' పెట్టుబడులకు

## అనంతపురం అమోఘం!

- ఆ ప్రాంతం వ్యూహాత్మక ప్రదేశం
- స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కండి
- టెస్లా కేంద్ర కార్యాలయంలో సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేష్ భేటీ

**ఆస్టిన్ (యుఎస్ఎ)మహానాడు:** ఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో జగజ్జేతగా ఉన్న టెస్లా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎఫ్ఓ వైభవ్ తనేజా మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజిలో తమ సంస్థ గ్లోబల్ లీడర్ గా ఉందని తెలిపారు. ఇంటి నుండి గ్రిడ్ వరకు బ్యాటరీ పవర్ స్టోరేజి పరికరాలు, సోలార్ ప్యానల్స్, సోలార్ షింగిల్స్, డ్రైవింగ్ ఇన్నొవేషన్, మోడల్ -3, పవర్ వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధనరంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది 18.8శాతం వృద్ధి సాధించి 832 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో 97బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్టు తెలిపారు.

మిగతా.. 5లో




02 వారిపై 'బెల్ట్' తీయండి



03 రేవంత్‌ది ప్రజాపాలన కాదు.. ప్రజా పీడన



04 జగన్‌కు జైలు ఖాయం!



05 వరద బాధితుల కోసం స్పందిస్తున్న సహృదయ నేస్తాలు

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 ||

## భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,మహానాడు:**

చాలకాలం తర్వాత తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. పురపాలక శాఖ డైరెక్టర్‌గా టీకే శ్రీదేవి, సీసీఎల్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మంద మకరందు, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా జెడ్‌కే హనుమంతు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా హనుమంతుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్.హరీశ్ బదిలీ అయ్యారు. విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా ఆయేషా మస్రత్, డెయిరీ కార్పోరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.దిలీప్ కుమార్, ఎస్సీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా ఎస్.క్షితిజ, జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్‌గా సుభద్రాదేవి, వికారాబాద్ డీఎఫ్ఓగా జి.జ్ఞానేశ్వర్‌లను బదిలీ చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు. క్రీడాశాఖ సంచాలకులుగా సోనీ బాలదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు. గిడ్డంగుల కార్పోరేషన్ ఎండీగా కొర్రా లక్ష్మిని బదిలీ చేశారు. కొర్రా లక్ష్మికి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు.



తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం.

## మీరు రాక మాకెంతో సంతోషం!

మొదటి పేజీ తరువాయి..

రంగాల్లో పెరోట్ రూపొందించిన వెంచర్లు అమెరికాలో బిలియన్ల మేర ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపాయి. తన ప్రాజెక్టులలో అధునాతన సాంకేతికతలు, అంతరిక్ష ఆవిష్కరణలతో పెరోట్ సరికొత్త ట్రెండ్ సృష్టించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్ అండ్ పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో మీ వినూత్న విధానాలు భారతదేశంలోని ఆంధ్రా రాష్ట్ర ఆర్థిక వృద్ధి, స్థిరత్వానికి తోడ్పడతాయి. మీ దార్శనిక ప్రాజెక్టులైన అలయన్స్‌టెక్సాస్ వంటివి ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధి వ్యూహంతో బాగా సరిపోతాయి. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఏపీలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఏపీలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించండి.

విశాఖపట్నంలో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. ఏరోస్పేస్ టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలు నెరవేర్చడం, ఏవియేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో మీ అనుభవం, సహకారం మాకు ఎంతగానో ఉపయోగపడతాయి.

మా ఆకాంక్షలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. విశాఖలో డాటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం ఉంది. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక ప్రదేశం. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్, ఏరోస్పేస్‌లో గ్లోబల్ ప్లేయర్‌లను ఆకర్షించడానికి మీ వంటి అనుభవజ్ఞుల నైపుణ్యం మాకు ఉపయోగపడుతుంది. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పోర్టులు, హైవేలు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పీపీపీ ప్రాతిపదికన భాగస్వామ్యం వహించే అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ పెరోట్ జూనియర్ ను కోరారు. మంత్రి లోకేష్ వెంట బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.

## నేను సైతం..

మొదటి పేజీ తరువాయి..

కుటుంబాలు ఉన్నాయని, వారికి ప్రభుత్వం తరపున ఇళ్లు మంజూరు చేస్తే అందుకు అవసరమైన 2 లేదా 3 సెంట్ల చొప్పున స్థలం సమకూర్చుతానని తెలిపింది. త్వరలో గృహ నిర్మాణ పథకం ప్రారంభం అవుతుందని, ఆ సమయంలో అధికారులు సంప్రదిస్తారని సీఎం చంద్రబాబు ఆమెతో అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కోసం స్థలం ఇచ్చేందుకు ఉదారంగా ముందుకొచ్చిన రాజమ్మను సీఎం చంద్రబాబు అభినందించారు.

### నీ మంత్రులు, నీ తమ్ముళ్లకు

## ఇదే దందానా?

మొదటి పేజీ తరువాయి..

కేటీఆర్ పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అర్థం, పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారు. హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి...నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది.

పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకొనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఎక్కడ నా ఇల్లు కూలగొడుతారమోనని 52 ఇళ్ల బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులు ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్ల కుటుంబాన్ని చూస్తే బాధనిపిస్తోంది. ఎంతో కష్టపడి మా బిడ్డలకు ఉపయోగపడతదని ఇళ్లు కట్టామని బుచ్చమ్మ కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ఆలోచన, ప్రణాళిక, పద్దతి లేకుండా చేశారు. వాళ్లే పర్మిషన్లు ఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని వాళ్లే ఇల్లు కూలగొడుతారంట. హైడ్రా అనే సంస్థ కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణం పొందారు. ఇది ఆత్మహత్య కాదు. హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య. మీ దిక్కుమాలిన చర్యల కారణంగా పేదలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి.

వేదశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇళ్లు కూలగొట్టారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించాలా? ఈ రాష్ట్రంలో పేద వాళ్లకు మాత్రమే చట్టాలున్నాయా? రేవంత్ రెడ్డి నీ అన్నకు మాత్రం ఎఫ్టీఎల్ లో ఉన్న ఇల్లుకు నోటీసులిస్తారా?

పేదవాళ్లు పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇల్లు కూల్చటమనేది ఇంతకంటే దిగజారిన, దిక్కుమాలిన చర్య ఏదైనా ఉంటుందా? ఎన్నో హామీలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కడతాం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అన్నారు. ఒక్క ఇళ్లు కట్టలేదు. కానీ ఎన్ని ఇళ్లు కూలగొట్టవో ప్రజలు గమనిస్తున్నారు. హైదరాబాద్‌లో మాత్రమే కాదు ఊళ్లలో కూడా రేవంత్ రెడ్డి అరాచకం గురించి మాట్లాడుతున్నారు. నువ్వు నీ కేబినెట్ మంత్రులు ఏం చేస్తున్నారో ప్రజలంతా చూస్తున్నారు. హైడ్రా తో ఆర్థిక మంత్రికి ఏంటి సంబంధం. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాడు. ఐదు మంది బిల్డర్ల పేరు చెబుతాడు. ఎందుకిదంతా బ్లాక్ మెయిల్ దందానా? నీ మంత్రులు, నీ తమ్ముళ్లకు ఇదే దందానా?

పెద్ద పెద్ద బిల్డర్లను బెదిరించి వాళ్ల దగ్గర దందా చేసి చందాలు తీసుకోవటానికా నీ ప్రభుత్వం ఉన్నది? గరీబోళ్ల ఇళ్లు కూలగొట్టి హైడ్రా పేరుతో దందా చేస్తున్నారు. బుచ్చమ్మ గారి మరణం ఆత్మహత్య కాదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. ఈ హత్య కేసు రేవంత్ రెడ్డి పైన ఆయన హైడ్రా పైన పెట్టాలి. బుచ్చమ్మ గారి కుటుంబానికి అండగా ఉంటాం. వారికి ఆర్థిక సాయం చేశాం. హైడ్రా బాధితులందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుంది. మీకు న్యాయసాయం చేస్తుంది. రాష్ట్రం మొత్తం మీద ఇవ్వాళ అరాచకం నడుస్తోంది. గరీబోళ్ల పొట్టకొట్టే ప్రభుత్వ చర్యలపై పోరాడుతాం, న్యాయ పోరాటం కూడా చేస్తాం. గరీబోళ్లకు మేము అండగా ఉంటాం. వారికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తోడుగా ఉంటారు. హైదరాబాద్ ప్రజలు మాకు ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ, కసి పెంచుకుంది. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనందరం తిరగబడాల్సిందే.

# స్వాములతో వెం'కయ్యం'

- టీటీడీ ఏఈఓ వెంకయ్య చౌదరితో ధర్మం గాడితప్పుతోంది
- ఆయన స్వామీజీలను అవమానించారు
- వైసీపీ హయాంలోనే స్వాములకు బోలెంత గౌరవం
- వెంకయ్య చౌదరితో భక్తులకు నిరాశ
- అర్జంటుగా ఆయనను మార్చేయండి
- సర్కారుకు శ్రీనివాసానంద సరస్వతి సూచన
- ఐదేళ్ల జగన్ పాలనపై తిరగబడ్డ తొలి పీఠాధిపతి శ్రీనివాసానంద
- ఎన్నికలకు ముందు కూటమికి ఆశీస్సులు
- ఆయన ఆరోపణలు ఖండించిన టీటీడీ
- ఆయన 50మంది స్వామీజీలకు బ్రేక్‌దర్శనం అడిగారు
- కుదరదన్నందుకే చౌదరిపై ఆరోపణలని వివరణ
- వివాదంలో వెంకయ్యచౌదరి వ్యవహారశైలి

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

టీటీడీ అడిషినల్ ఈఓ వెంకయ్య చౌదరి వ్యవహారశైలి వివాదం పాలవుతోంది. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వం, ఆయన గురువు స్వరూపానందపై బహిరంగ యుద్ధం చేసి.. కూటమికి ఆశీస్సులు అందించిన శ్రీకాకుళం జిల్లా ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి.. ఇప్పుడు వెంకయ్య చౌదరిపై ధర్మాగ్రహం వ్యక్తం చేశారు. వెంకయ్య చౌదరి వల్ల ధర్మం గాడితప్పుతోందని విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలోనే స్వాములకు ఎనలేని గౌరవం దక్కిందన్న సంచలన వ్యాఖ్యలు చే యడం కలకలం సృష్టిస్తోంది.

గత ఐదేళ్ల వైసీపీ పాలనపై ప్రత్యక్షంగా పోరాడేందుకు టీడీపీ,జనసేన వెనుకంజ వేసిన రోజుల్లో... వైసీపీ సర్కారుపై తొలి యుద్ధం ప్రకటించిన రాజకీయ నాయకుడు రఘురామకృష్ణంరాజయితే.. ఆధ్యాత్మిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఏకైక పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి. విశాఖ స్వరూపానందకు చెందిన శారదా పీఠం, వైసీపీ కార్యాలయమని బహిరంగంగా వ్యాఖ్యానించిన తొలి పీఠాధిపతి శ్రీనివాసానంద మాత్రమే. స్వరూపా పీఠానికి ఇచ్చిన భూములు రద్దు చేయాలని, తొలిసారి గళం విప్పిన పీఠాధిపతి కూడా ఆయనే కావడం గమనార్హం. ఆ తర్వాత ఏపీలో జరుగుతున్న మతమార్పిళ్లు, దానికి మద్దతునిస్తున్న జగన్ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్త నిరసన ప్రదర్శనలు చేసి, వైసీపీ పాలకుల ఆగ్రహానికి గురయ్యారు.

గత ఎన్నికల ముందు పీఠాధిపతులను ఏకం చేసి, రోడ్డెక్కి ధర్మాగ్రహం వ్యక్తం చేసిన శ్రీనివాసానంద.. ఇప్పుడు.. గత వైసీపీ సర్కారులోనే స్వాములకు టీటీడీలో గౌరవం దక్కిందని కన్నెర్ర చేశారంటే,







వెంకయ్య చౌదరి వ్యవహారశైలి పీఠాధిపతులకు ఏ స్థాయిలో ఆగ్రహం కలిగించి ఉందో స్పష్టమవుతోంది. ఎన్నికల ముందు కూటమికి ఆశీస్సులందించిన శ్రీనివాసానంద సరస్వతి వంటి ఆధ్మాత్మికవేత్తనే, టీటీడీ పాలనాతీరుపై విరుచుకుపడ్డారంటే.. ఇక సామాన్య భక్తుల సంగతి చెప్పాల్సిన పనిలేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

నిజానికి వెంకయ్య చౌదరి వ్యవహారశైలి, మాటతీరు ఏమాత్రం గౌరవప్రదంగా లేదని ఇప్పటికే చాలామంది బయట చర్చించుకుంటున్న పరిస్థితి. దానికి శ్రీనివాసానంద సరస్వతి తాజా ఆరోపణలు తోడవడంతో, వెంకయ్యపై వస్తున్న విమర్శలకు మరింత బలం చేకూరినట్టయింది.

అయితే శ్రీనివాసానంద వ్యాఖ్యలపై టీటీడీ స్పందించి, ఆయన 50 మంది పీఠాధిపతులకు ఒకేసారి బ్రేక్ దర్శనం అడిగినందుకే, చౌదరిపై ఆరోపణలు చేస్తున్నారని ప్రకటన విడుదల చేయడం చర్చనీయాంశమయింది. నిజానికి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఒకే రోజు డజన్లమందికి ఇచ్చిన సిఫార్సు లేఖ వ్యవహారం, మీడియాలో రచ్చయిన విషయాన్ని హిందూ సంఘాలు గుర్తు చేస్తున్నాయి.

"వైసీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ఇచ్చే గౌరవంలో పీఠాధిపతులకు కొద్దిగా కూడా ఇవ్వరా? జవహర్‌రెడ్డి, ధర్మారెడ్డి ఈఓ, ఏఈఓగా ఉన్నపుడు స్వాములకు దగ్గరుండి మరీ దర్శనం చేయించిన విషయం చౌదరికి తెలియదా? స్వాముల సలహాలు తీసుకోవాల్సిన ఏఈఓ మళ్లీ వారికి వ్యతిరేకంగా ప్రకటనలివ్వడమంటే, పీఠాధిపతులతో వైరం కొనితెచ్చుకోవడమే. కూటమికి మంచి పేరు తెస్తారని వెంకయ్యను నియమించిన ప్రభుత్వ నిర్ణయం తప్పని తేలింది. స్వాములు, పీఠాధిపతులు, మఠాధిపతుల పట్ల ఐఏఎస్ గిరీ చూపిస్తే, దాని పర్యవసానాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారతాయన్న విషయాన్ని చౌదరి గుర్తించకపోవడమే విచారకరం. అయినా కూటమి కోసం జగన్ ప్రభుత్వంపై శ్రీనివాసానంద సరస్వతి పోరాడినప్పుడు వెంకయ్య చౌదరి ఈ రాష్ట్రంలోనే లేరు. ఈ రాష్ట్రంలో లేనివారికి, జగన్ బాధితులు కాని వారికి కీలకపదవులిస్తే పరిస్థితి ఇంతకు భిన్నంగా ఎలా ఉంటుంద'ని టీడీపీ సీనియర్ నాయకుడొకరు వ్యాఖ్యానించారు.

### ఇక తిరుమలలో ఏం జరిగిందో చూద్దాం..

టీటీడీ అధికారులపై శ్రీనివాసానంద సరస్వతి స్వామి చేసిన ఆరోపణలు సరికావని తిరుమల తిరుపతి దేవస్థానం ఖండించింది. టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి తమకు స్వామివారి దర్శన టిక్కెట్లను ఇవ్వకుండా అవమానించారని, శ్రీకాకుళం జిల్లా కృష్ణాపురం గ్రామంలోని ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

దీనిపై టీటీడీ వివరణ ఇస్తూ.. 'నిజానికి స్వామీజీ 50 మందికి బ్రేక్ దర్శనాలు, 550 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనంతోపాటు తిరుమలలో వసతి కల్పించాలని టీటీడీ అధికారులను కోరారు. సాధారణంగా తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ రోజు ఇంతమందికి దర్శనం కల్పించడం సాధ్యం కాదని ఆ సంఖ్యను తగ్గించాలని ఆయన భావన. స్వామీజీ అడిగిన వారందరికీ శ్రీవారి దర్శనం టిక్కెట్లు ఇవ్వలేదనే కోపంతో అధికారులపై ఆయన ఆరోపణలు చేశారు' అని టీటీడీ తెలిపింది.

### శ్రీనివాసానంద సరస్వతి ఏమన్నారంటే..

తిరుపతిలోని అర్బన్ హార్ట్‌లో జాతీయ సాధు సమ్మేళనం సదస్సుకు హాజరైన 300 మంది స్వామీజీలకు టీటీడీ ఈవో, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలు దర్శనం కనిపిస్తానని మాట ఇచ్చారని శ్రీనివాసానంద సరస్వతి వెల్లడించారు.

అయితే తీరా దర్శనానికి వెళ్లినప్పుడు ఇచ్చినమాట తప్పి, స్వామీజీలను అవమానించారని, వైసీపీ హయాంలోనే స్వామీజీలకు గౌరవం ఇచ్చి వీఐపీలకు మించి స్వామివారి దర్శనం చేయించేవారని గుర్తు చేశారు.

అదనపు ఈవో వెంకయ్య చౌదరి లాంటి అవగాహన లేనివారి వల్ల ధర్మం గాడి తప్పుతోందని ఆరోపించారు. ఇతర రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారిని టీటీడీ ఏఈఓగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

స్వామివారి దర్శనం కోసం దూర ప్రాంతాల నుండి వచ్చేవారికి వెంకయ్య చౌదరి వల్ల నిరాశే మిగులుతోందని ఆరోపించడం సంచలనం సృష్టించింది. దానిపై టీటీడీ వివరణ ఇచ్చింది.

# 'సై' నుంచి 'నై' వరకూ

మొదటి పేజీ తరువాయి..

వివాదంపై పార్టీ నాయకులెవరూ మాట్లాడకూడదన్నది, వైసీపీ నాయకత్వం చేసిన ట్వీట్ సారాంశమన్నమాట. చెల్లితో ఆస్తుల గొడవ రోడ్డెక్కి. ఇప్పటికే ఎవరు ఎవరికి ఏమేమి ఆస్తులు పంచారు? ఇంకా ఎన్ని ఆస్తులు పంచాల్సి ఉంది? అన్న వివరాలు ఇద్దరూ స్పష్టం చేసిన ఫలితంగా.. వైఎస్ తన వారసులకు ఎంతెంత సంపాదించి వెళ్లిపోయారన్న అంశంపై ప్రజలకు స్పష్టత వచ్చింది.

ఇక కేవలం భూములు మాత్రమే ఉండి, కంపెనీ ప్రారంభించని పేపర్ కంపెనీ అయిన సరస్వతీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ మాత్రమే లెక్క తేలకుండా ఉందని అర్ధమవుతుంది. కాబట్టి షర్మిలకు సంబంధించి చెప్పాల్సిన కొత్త విషయాలేవీ లేనందున, ఇక ఆ అంశానికి తెరదించాలని జగన్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

అయితే చెల్లి షర్మిల జమిలిగా సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు, ఆరోపణాస్త్రాలకు జగన్-భారతీరెడ్డి సమాధానమివ్వకుండా, ఇతరులతో మాట్లాడించడం వల్ల.. జగన్‌కు జవాబిచ్చే ధైర్యం లేదన్నది జనాలకు తెలిసిపోయింది. పైగా ఒక తండ్రిలేని ఆడపిల్లను అంతమందితో తిట్టిస్తున్నారంటూ, మహిళలలో సానుభూతి పోగేసేలా చేసింది.

షర్మిల ఆరోపణలకు భార్య భారతీరెడ్డితో సమాధానం ఇప్పించకుండా.. విజయసాయిరెడ్డి. వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి వంటి పార్టీ నేతలతో తిట్టించడంతో, షర్మిలకు సానుభూతి పెంచినట్టయింది. దీనితో ఈ మొత్తం పరిణామాల్లో తాను ముద్దాయిగా, షర్మిలకు హీరోగా ప్రచారం రావడాన్ని గ్రహించిన జగన్.. ఇక ఈ విమర్శలకు తెరదించాలని నిర్ణయించినట్లు ఆ ట్వీట్ స్పష్టం చేసింది.

అయితే కోర్టులోనే వాదనలు వినిపిస్తామని ఇప్పుడు తాపీగా చెప్పిన వైసీపీ నాయకత్వం.. ఆ విషయం తెలిసి కూడా తన పార్టీ నాయకులతో, సొంత చెల్లిని తిట్టించడం ఎందుకో ఎవరికీ అర్ధం కాని ప్రశ్న. అంటే షర్మిలను వీలయినంత డామేజీ చేసి, చివరకు వ్యూహాత్మక మౌనం పాటించాలన్న ఎత్తుగడ, ఈ ట్వీట్‌లో అర్ధమవుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అందుకే షర్మిలను విజయసాయితో తిట్టించాలనుకున్న తిట్లన్నీ తిట్టించి, ఇప్పుడు వ్యూహాత్మకంగా తెల్లజెండా ఎగరవేసినట్లు కనిస్తోంది.

మరి షర్మిల ఈ విషయంలో ఎలా స్పందిస్తారో చూడాలి. ఒకవేళ ఆమె కూడా అన్న తెల్లజెండా చూపి యుద్ధవిరమణ చేసినందున, షర్మిల కూడా తన ఆస్తులపై ఇప్పటిమాదిరిగా మాట్లాడకుండా మౌనవ్రతం పాటిస్తారా? లేక ఎలాగూ అన్యాయం జరిగింది కాబట్టి, కొత్తగా వచ్చే నష్టం ఏమీ లేదు కనుక.. అన్నతో యుద్ధాన్ని కొనసాగిస్తారా అన్నది చూడాలి.

ఎందుకంటే జగన్ అంతటి బలమైన నేతతో ఢీకొని, తనకు జరిగిన అన్యాయాన్ని బహిరంగ పరిచిన తర్వాత, షర్మిలకు మహిళలలో సానుభూతి విపరీతంగా పెరిగింది. షర్మిలను ఒక్కదానిని చేసి పార్టీ నాయకులు ఆమెపై చేసిన మాటల దాడి ఫలితంగా, మహిళాలకు వైసీపీ దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది. చివరకు వైసీపీ మహిళా నేతలు సైతం షర్మిలకే మద్దతునివ్వడం విశేషం. ఈ క్రమంలో ఆస్తుల వివాదంలో బహిరంగ విమర్శలకు జగన్ తెరదింపినందున, షర్మిల కూడా అన్నను అనుసరిస్తే.. అన్నాచెల్లెలుకు రాజీ కుదిరిందని ప్రజలు, ముఖ్యంగా మహిళలు భావించే ప్రమాదం వస్తుంది. అదే జరిగితే షర్మిల ఇప్పటివరకూ ప్రెస్‌మీట్లలో కన్నీళ్లు పెట్టుకుని, సంపాదించుకున్న మహిళల సానుభూతి కాస్తా కొండెక్కే ప్రమాదం ఏర్పడుతుంది.

# వారిపై 'బెల్ట్' తీయండి

- ఎమ్మార్పీకి మించి అమ్మితే కొరడా ఝుళిపించండి
- మద్యం ధరలు, ఇసుక లభ్యత, సరఫరాపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- కొత్త మద్యం పాలసీ అమలు విధానాన్ని ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు
- మద్యం ధరల విషయంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి:** ఎక్సైజ్ పాలసీని కట్టుదిట్టంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ సమీక్షలో ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### ముఖ్యమంత్రి సమీక్షలో ముఖ్యాంశాలు..

- మద్యం షాపుల్లో ఎవరైనా MRP ధరలకు మించి ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా ఉపేక్షించవద్దని అధికారులకు సిఎం ఆదేశం
- ఎంఆర్పికి మించి మద్యం అమ్మకాలు జరిపినట్లు రుజువైతే మొదటి సారి అయితే రూ.5 లక్షలు ఫైన్ వేయాలని, తరువాత కూడా తప్పు చేస్తే సదరు షాపు లైసెన్స్ రద్దు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- ఎట్టిపరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులను అనుమతించవద్దని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- లిక్కర్ షాపుల యజమానులు ఎవరైనా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే వారిపైనా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- బెల్ట్ షాపులకు మద్యం అమ్మే లిక్కర్ షాపులకు మొదటి సారి తప్పు చేస్తే రూ. 5 లక్షలు అపరాధ రుసుము విధించాలని, మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి లైసెన్స్ రద్దు చేయాలని సిఎం ఆదేశం
- ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మద్యంపై కఠినంగా ఉండాలన్న సీఎం... NDPL రాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశం
- అదే విధంగా ID లిక్కర్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి
- ప్రతి షాపులో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఫిర్యాదుల కోసం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశం
- ఈ రెండు వ్యవస్థల పర్యవేక్షణకు సెంట్రల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం
- ప్రతి షాపు వద్ద మద్యం ధరల పట్టిక తప్పకుండా ఉండేలా చూడాలని ఆదేశం
- మద్యం షాపుల వద్ద ఆకస్మిక తనిఖీలు, మద్యం అక్రమ నిల్వలపై దాడులు చేయాలని సూచన
- అనంతరం ఇసుక లభ్యత, సరఫరా అంశాలపై తాజా పరిస్థితిని వివరించిన అధికారులు
- ఇసుక లభ్యత పెంచాలని, అన్ని రీచ్ ల నుంచి ఇసుక సులభంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశం



- పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా తరలిపోవడానికి వీల్లేదని అధికారులకు స్పష్టం చేసిన సిఎం
- ఇసుక విషయంలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే మొదటగా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్న సిఎం
- ఇసుక విషయంలో తప్పులు జరిగితే ముందుగా అధికారులపైనే చర్యలు ఉంటాయని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- మద్యం పాలసీ, ఇసుక విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉందని...దాన్ని క్షేత్ర స్థాయి వరకు సక్రమంగా అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్న ముఖ్యమంత్రి
- ప్రజల జేబులు గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించాల్సిన పనిలేదని అధికారులకు స్పష్టం చేసిన సీఎం .

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024



## సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

- అధికారులకు ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆదేశం



**కొత్తచెరువు, మహానాడు:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కొత్తచెరువు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి అధికారులు కానీ, స్థానిక ప్రజాప్రతినిధులు కానీ ఎవరైనా లంచం తీసుకున్నట్టు తన దృష్టికి తీసుకువస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కొత్త చెరువు లోని బీసీ వసతి గృహం శిథిలావస్థకు చేరుకొని వర్షం వస్తే కారుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల టీడీపీ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు వారెంట్ ఎలా ఇస్తారో తెలియదా?

- పాకాల ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం చెప్పలేదు
- మీడియాలో మాత్రమే కథనాలు వచ్చాయి
- జూబ్లీహిల్స్ హైలైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమాని
- డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. రేవ్ పార్టీ జరిగినట్లు మీడియాలో మాత్రమే కథనాలు వచ్చాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు.



అసలు 111 జీవోను అతిక్రమిస్తూ రాజ్ పాకాల జన్వాడలో ఇల్లు ఎలా నిర్మించారని ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు వారెంట్ ఎలా ఇస్తారో తెలియదా? కేసీఆర్ హయాంలో ఫాంహౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు జరిగినట్లుగా ఇప్పుడు జరగడం లేదు. జన్వాడ ఫాంహౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ జరగలేదని వెల్లడించారు.

జూబ్లీహిల్స్ హైలైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగింది . బీఆర్ఎస్ హయాంలో జుబ్లీహిల్స్ పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే. డ్రగ్స్‌కు స్వర్గం అని చెప్పే సన్ బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారు.

జన్వాడ ఫాంహౌస్ ఘటనపై రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే బాగుండేది. తాను డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలి. విజయ్ మద్దూరి స్టేట్ మెంట్ ఇచ్చారు. ఆయన స్టేట్‌మెంట్‌ను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. విచారణలో అన్ని నిజాలు బయటపడతాయని, కానీ అప్పుడే బీఆర్ఎస్ నేతలు భుజాలు తడుముకుంటున్నారని విమర్శించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కంపల్సరీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్

- డా. గురవారెడ్డి సర్వేజనా ఫౌండేషన్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందేలోపు డ్రైవర్లకు వీడియో రూపంలో అవగాహన
- మొదటి దశలో 15 కేంద్రాల్లో సీడివో అమలు
- 80 శాతం రోడ్డు ప్రమాదాలు డ్రైవర్ల తప్పిదాల వల్లే జరుగుతుండడంతో దానిని అరికట్టడానికి తెలంగాణ రవాణా శాఖ సరికొత్త వ్యూహం
- యూనిసెఫ్ రవాణా విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్‌తో విద్యార్థులకు అవగాహన...
- రోజు వారీ రోడ్డు ప్రమాదాల మరణాలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖ ప్రత్యేక ప్రణాళిక
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,మహానాడు:**
రోడ్డు ప్రమాదాల్లో రోజురోజుకు పెరుగుతున్న మరణాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ రవాణా శాఖ ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు వెళ్తుంది. ఇందుకోసం రవాణా శాఖ అధికారులు స్వచ్ఛంద సంస్థలతో సచివాలయంలోని సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

2023 లో దేశంలో లక్షా 73 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని ఇందులో 45 శాతం 35 సంవత్సరాలలోపు ఉన్న యువత రోడ్డు ప్రమాదాల్లో మరణించగా ఇందులో 44 శాతం మంది ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మరణించినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అయితే 80 శాతం రోడ్డు ప్రమాదాలు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు.

అయితే రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి డా. గురువారెడ్డీ సిఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో కంపల్సరీ డ్రైవర్ ఎడ్యుకేషన్



కార్యక్రమాన్ని చేపట్టాలని రవాణా శాఖ నిర్ణయిం చింది. ఇందుకోసం మొదటి దశలో ప్రయోగాత్మకంగా ఉమ్మడి జిల్లాలో 9 కేంద్రాలు, హైదరాబాద్‌లో ఆరు రవాణా శాఖ కేంద్రాల్లో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు.

కంపల్సరీ డ్రైవర్ ఎడ్యుకేషన్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఎవరైతే లైసెన్స్ తీసుకోవడానికి లెర్నింగ్ లైసెన్స్‌కి శాశ్వత లైసెన్స్‌కి మధ్య జరిగే వీడియో అవగాహన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుంది. దీని ద్వారా కొత్తగా రోడ్డు మీదకి వస్తున్న వాహనదారులు ఈ 3 గంటల వీడియో ద్వారా కంపల్సరీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పిస్తారు.

దీనితో పాటు యునిసెఫ్ రవాణా విభాగం ద్వారా రాష్ట్రంలో ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించనున్నారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేసి విద్యార్థి దశ నుండే వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించనున్నారు. వీటితో పాటు జనవరి నెలలో రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమంలోపు రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది రవాణా శాఖ అధికారులు 300 స్కూల్స్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

డా.గురవారెడ్డి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టే ఈ కార్యక్రమానికి ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు విడుదల ఉండదు.. టెక్నికల్ సపోర్ట్ ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఇప్పటికే ఇన్ఫోర్స్మెంట్ హెల్మెట్ & సీట్ బెల్ట్ రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చలానాలు కఠినతరం చేస్తుంది.

రాంగ్ రూట్స్, జంపింగ్ రెడ్ లైట్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు 20 రకాల కఠిన నిబంధనలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఏర్పాటు చేస్తున్నప్పటికీ డ్రైవర్లకు సైతం కంపల్సరీ డ్రైవర్ ఎడ్యుకేషన్ అనే కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని డాక్టర్ గురవారెడ్డి సర్వేజనా ఫౌండేషన్ ప్రతినిధులు రవాణాశాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.



## ప్రతి ఇంట్లో పారిశ్రామిక వేత్త.. ఒక తొలి అడుగు!

- ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి,మహానాడు:**
రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అవతరించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థతో అనుసంధానం కాబడిన అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల్లో ఉన్న సభ్యులను సూక్ష్మ, చిన్న పారిశ్రామికవేత్తలుగా మార్చడంలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేసే క్రమంలో ఉన్న అడ్డంకులను తొలగించి అందుకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రతినెల సమావేశం కావాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ సీఈఓ నందని సలారియా, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ జి శేఖర్ బాబు, జాతీయ చిన్నతరహా పరిశ్రమల సంస్థ, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్,జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ, మత్స్య, ఉద్యానవన, వ్యవసాయ, పశుగణాభివృద్ధి శాఖల అధికారులతోపాటు, నాబార్డ్, కైతీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని ఆయా శాఖలతో అనుసందానం కాబడ్డ పథకాల గురించి వివరించారు.

## రేవంత్‌ది ప్రజాపాలన కాదు.. ప్రజా పీడన

- ఒక్క డిఏ ఇచ్చి దీపావళి చేసుకో అంటున్నావు
- మేము క్లియర్ చేసిన డీఏ ఇచ్చి గొప్పలు
- ఉసురుపోసుకోని వర్గాలు ఏమైనా ఉన్నాయా?
- సెలవు కావాలంటే సర్వీసు నుండి తొలగిస్తారా?
- రేవ్ పార్టీల్లో కుటుంబ సభ్యులు ఉంటారా?
- నేరస్తుడు పాలకుడు అయితే రేవంత్ పాలన లాగా ఉంటుంది
- రజాకర్ రాజ్యం లెక్కనే రేవంత్ పాలన
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్,మహానాడు:**
రాష్ట్రంలో 11 నెలల కాంగ్రెస్ పాలన, రేవంత్ పాలన చూస్తే ప్రజాపాలన కాదు ప్రజా పీడన. సీఎం వికృత రూపం బట్టబయలైంది. ఏ వర్గానికి కూడా తాము ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ధర్నాలతో అట్టుడుకుతున్నది. నోటికి వచ్చినట్లు మాత్రమే మాట్లడమే తెల్సు. ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదు? అడిగితే నోటికి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నావు.

పంటలు కొనే దిక్కు లేదు. పత్తి ఎక్కడైనా కొనుగోలు చేశారా? 7521 ఏం ఎస్పి అని చెప్పి మోసం చేశారు. క్వింటా 5వేలకు అమ్ముకుంటున్నారు. బోనస్ అని చెప్పి బోగస్ చేసావు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లో రైతులు రోడ్డెక్కారు. తక్కువ ధరకు వరి అమ్ముకునే పరిస్థితి. మక్కలు కొనుగోలు దిక్కు లేదు. సోయాబీన్ పంట కొన్నవి కూడా వాపస్ ఇచ్చే పరిస్థితి.

### అదిలాబాద్ జిల్లాలో కలెక్టర్ కాళ్ళ మీద పడే దుస్థితి

నిరుద్యోగుల హామీ ఏమైంది. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థి భరోసా కార్డు అని మోసం చేశారు? ఫీజు రీయింబర్స్మెంట్ లేదు. తక్షణం పెండింగ్ డీఏ లు, పీ ఆర్ సి అని చెప్పి ఉద్యోగులను మోసం చేసావు. ఒక్క డిఏ ఇచ్చి దీపావళి చేసుకో అంటున్నావు. మేము క్లియర్ చేసిన డీఏ ఇచ్చి గొప్పలు చెబుతున్నావు.

రిటైర్డ్ ఉద్యోగులకు పైసలు ఇవ్వని ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రాష్ట్రంలో.. బడిలో చదువుకునే పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు అందర్నీ సక్సెస్ ఫుల్ గా రోడ్ల మీదకు తెచ్చినవు. ఉసురుపోసుకోని వర్గాలు ఏమైనా ఉన్నాయా?

ముఖ్యమంత్రికి మెదడులో విషం తప్ప విజన్ లేదు. అవగాహన లేక, పరిపాలన రాక రాష్ట్రాన్ని దివాలా తీశావు. మేము పోరాటం చేస్తుంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావు. నా మీద బాడీ షేమింగ్ చేశారు. మూసి అక్రమాలు బట్టబయలు చేసే ప్రయత్నం చేస్తే కేటీఆర్ మీద దాడి చేస్తున్నావు. కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని పోరాటం చేస్తున్నావు. ఆయన క్యారెక్టర్ దెబ్బ తీసే యత్నం చేసావు.

ఫ్యామిలీ ఫంక్షన్ జరిగితే తప్పుగా ప్రచారం చేస్తున్నారు. రేవ్ పార్టీ జరగకముందే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. రేవ్ పార్టీల్లో కుటుంబ సభ్యులు ఉంటారా? దీపావళి పండుగ జరుపుకుంటే దాడి చేశారు. రెయిడ్ చేసిన అధికారులే చెప్పారు. అక్కడ ఏమి దొరకలేదని. దురదృష్టవశాత్తు కొందరు మీడియా కూడా జరగంది, జరిగినట్లు ప్రచారం చేయడం బాధాకరం.మీడియా అలోంచించాలి. మీరు ఎంత భయపెట్టిన మేము పోరాటం ఆపము.




పోలీసులు తమ కుటుంబ సభ్యులను తామే అరెస్టు చేసే ప్రయత్నం. కాంగ్రెస్ నాయకులు తమను తామే చంపుకునే పరిస్థితి.నిన్ను కంటికి రెప్పలుగా కాపాడుతున్న వారి మీద ఎందుకు అంత కష్టం? కిరాయి మూకలుగా పోలీసులను ట్రీట్ చేస్తున్నారు. వారిని పిలుచుకొని ఎందుకు మాట్లాడటం లేదు? సెలవు కావాలంటే సర్వీసు నుండి తొలగిస్తారా?

నేరస్తుడు పాలకుడు అయితే రేవంత్ పాలన లాగా ఉంటుంది. పండుగ, పెళ్లిళ్ల సీజన్ లో ఎవరైనా 144 సెక్షన్ పెడతారా? బట్టలు కొనొద్దు, ఫంక్షన్ షాపింగ్ చేయవద్దా? రజాకర్ రాజ్యం లెక్కనే రేవంత్ పాలన ఉంది. కంచెలు లేని పాలన అని ఆంక్షల పాలన తెచ్చారు. ఎస్పీ కాళ్ళ మీద పడి వేడుకుంటున్నారు. పొంకనాలు కొట్టి నేడు ఉన్న ఉద్యోగాలు ఉదగొడుతున్నావు.

అశోక్ నగర్ ను శోక నగర్ గా మార్చింది రేవంత్ రెడ్డి. పిల్లల వీపులు కమిలి పోయే విధంగా కొట్టినవు. ఏ ఊరికైనా పోదాం సన్నవడ్లు కొంటున్నారా? ఏ మూలన పత్తి కొన్నారు. వరంగల్, ఖమ్మం పత్తి మార్కెట్ పోదాం. అవి పట్టించుకోరు కానీ, ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీ అని వికృత ఆనందం పొందుతున్నారు.


బండి సంజయ్ ఆయన స్థాయి దిగజారి మాట్లాడుతున్నారు. రేవంత్ తానా అంటే, బండి తందాన అంటున్నాడు. హోం శాఖ మీదే. వాస్తవాలు తెల్సుకుని మాట్లాడు. బాధ్యత పదవిలో ఉంది అవాస్తవాలు మాట్లాడటం కరెక్టేనా? రేవంత్ రెడ్డి తరుపున వకాల్తా పుచ్చుకుంటునావు. బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా కాదు, రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్నారు.

ప్రజల సమస్యల గురించి ఏనాడు మాట్లాడడు. మేనిఫెస్టో గురించి మాట్లాడడు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ మంచి కోరుతాడు. రామన్నపేట సిమెంట్ ఫ్యాక్టరీ గురించి బిఆరెస్ కొట్లాడితే బీజేపీ ఎందుకు మాట్లాడరు?పోలీసుల సమస్యల గురించి ఎందుకు మాట్లాడరు? రేవంత్ రెడ్డి అదిగో పులి అంటే, బండి సంజయ్ అదిగో తోక అంటున్నాడు. కేంద్రం నుండి 500 కోట్లు 15 వ ఆర్థిక సంఘం నుండి వస్తే ఎక్కడికి వెళ్లాయి? కాంట్రాక్టర్లకు ఇచ్చారు. 300 కోట్లు నేషనల్ హెల్త్ మిషన్ నుంచి వచ్చాయి. ఎందుకు అడగరు?

## విజయవంతంగా 'ఆర్‌బీఐ 90 క్విజ్ పోటీలు'

- రాష్ట్రస్థాయి విజేతగా ఐఐపీఈ-విశాఖపట్నం బృందం
- విజేతలకు బహుమతులు పంపిణీ
- ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ బషీర్ వెల్లడి

**విజయవాడ, మహానాడు:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) స్థాపించి 90 ఏళ్లు అయిన సందర్భంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 'ఆర్‌బీఐ 90 జాతీయస్థాయి క్విజ్ పోటీలు' నిర్వహించినట్టు ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ బషీర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలు విజయవంతంగా ముగిసినట్టు పేర్కొ న్నారు. గత సెప్టెంబర్ 19-21 వరకు ఆన్‌లైన్ ఆధారంగా ప్రాథమిక క్విజ్‌పోటీలు జరిగాయన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభకనబరిచిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల బృందాలకు సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ పోటీల్లో 83 బృందాలకు చెందిన 166 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు వివరిం చారు.




ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ-విశాఖ పట్నం)కి చెందిన కృతజ్ఞ శర్మ, ఉజ్వల్ నారాయణ్ బృందం విజేతగా నిలిచిందని.. అదే విధంగా స్ప్రెసెస్ డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (కర్నూలు) తృతీయ స్థానంలో నిలిచినట్టు ఆయన వెల్లడించారు. మొదటిస్థానంలో నిలిచిన బృందానికి రూ. 2 లక్షలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బృందానికి రూ. 1.5 లక్షలు, తృతీయ స్థానంలో నిలిచిన వారు రూ. లక్ష గెలుపొందగా వారికి మెగా చెక్‌లు అందజేసినట్టు తెలిపారు.

విజేతగా నిలిచిన బృందం జోనల్ రౌండ్‌లో పోటీపడుతుందని.. జోనల్ రౌండ్ పోటీలు ఈ ఏడాది నవంబర్ 21-డిసెంబర్ 4 మధ్య జరుగుతాయని, అదే విధంగా జాతీయస్థాయిలో ఫైనల్ పోటీలు డిసెంబర్‌లో ముంబయిలో జరగనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ ఎఫ్ఐడీడీ జీఎం మహాన, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అన్ని జిల్లాల ఎల్‌డీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే 5 ఏళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- సీడాప్ ఆధ్వర్యంలో ఇకపై ఏటా లక్ష ఉద్యోగాలు
- సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ
- యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు
- ప్రైవేట్ సెక్టార్‌లో ఈ ఏడాదిలో 2.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు
- సృజనాత్మకత, భవిష్యత్ నైపుణ్యాలపై వర్క్ షాప్‌లో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి వెల్లడి

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలతో స్నేహపూర్వక వైఖరి కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని వేగవంతంగా పని చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని సొసైటీ ఫర్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీడాప్) చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఇక్కడి సీడాప్ కార్యాలయంలో సోమవారం సృజనాత్మకత భవిష్యత్తు నైపుణ్యాలపై నిర్వహించిన వర్క్ షాపులో దీపక్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే ఆరు కొత్త పారిశ్రామిక విధానాలను ప్రకటించారని.. అవన్నీ పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. సీడాప్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అటు ప్రధానమంత్రి మోడీ విజన్ అయిన వికసిత్ భారత్ - 2047, ఆత్మనిర్భర్ భారత్‌కు.. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర - 2047 విజన్‌కు దగ్గరగా ఉన్నాయన్నారు. వీరి దార్శికతతో రూపొందించిన విజన్ తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు పొందడానికి అనుగుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ నైపుణ్యాలు కలిగిన యువతకు గమ్యస్థానంగా మార్చాలన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ పేరుతో నైపుణ్య గణన కార్యక్రమం




చేపడుతున్నామన్నారు. ఇది మన ప్రజల నైపుణ్యాలను గుర్తించి వాటిని మ్యాపింగ్ చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమని, దేశానికి కూడా ఒక మార్గదర్శకం కానుందన్నారు. మరోవైపు సీడాప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 1.36 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చామని, వీరిలో 1.04 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.

సీఎం చంద్రబాబు లక్ష్యమైన వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అనుగుణంగా.. ఇక నుంచి ఏడాదికి లక్ష ఉద్యోగాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలు ఇచ్చే ఎంట్రప్రెన్యూర్లను కూడా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని దీపక్ రెడ్డి తెలిపారు.

సీడాప్ సంస్థ ప్రస్తుతం డీడీయూజీకేవై కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరో 12 శిక్షణా కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య శిక్షణకి వన్ స్టాప్ సెంటర్ గా మారబోతోందన్నారు. మా లక్ష్యాలు సమర్థవంతంగా ముందుకు సాగడానికి సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు, పరిశ్రమ భాగస్వాములతో, శిక్షణ భాగస్వాములతో సంప్రదింపులు జరిపి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని భావిస్తున్నామని దీపక్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) లను ఏర్పాటు చేయాలని పలు సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (ఎస్ఎస్సీ)లను కూడా ఆహ్వానించామని.. స్థానిక పరిశ్రమలు, కమ్యూనిటీలకు మద్దతు ఇచ్చేందుకు కొత్త క్లస్టర్ నమూనాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను తగ్గించడానికి వీలవుతుందన్నారు.

సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారికి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపైనా చురుగ్గా పనిచేస్తున్నామన్నారు. నైపుణ్య శిక్షణలో ఆచరణాత్మకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని 'భారతదేశానికే నైపుణ్య రాజధాని'గా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఏపీ ఐఐసీ, ఎంఎస్ఎంఈ, ఏపీటీడీసీ, లిడ్ క్యాప్, మారిటైమ్ బోర్డు వంటి ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో కూడా సమావేశమై అందరి లక్ష్యమైన స్కిల్ ఏపీ దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నామని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఈ వర్క్ షాపులో సీడాప్ సీఈవో ఎన్‌కేవీ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శ్యామ్, 22 సంస్థలు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 ||

## శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

◆ ఈవో చంద్రశేఖర్ రెడ్డి



శ్రీశైలం,మహానాడు: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగనున్న కార్తీక మాసోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వచ్చే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పార్కింగ్ సమస్యపై దృష్టిని సారించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఈవో ప్రధాన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. విచ్చేసే భక్తుల కోసం ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ పాఠశాల ఆవరణ, ఘంటామఠం ప్రాంతం, టూరిస్ట్ బస్టాండ్‌తోపాటు, వలయ రహదారిపై కూడా వాహనాలు నిలుపుకొనేందుకు ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు.

## జగన్‌కు జైలు ఖాయం!

- తల్లీచెల్లిపై కేసులేసి పరువు పాతాళానికి...
- ఇది ఆస్తుల వివాదం కాదు.. రాజకీయ ఆత్మహత్యే...
- షర్మిలకు ఇచ్చిన రూ. 200 కోట్లు మాజీ సీఎంకు ఎక్కడివి?
- పదేళ్ళల్లో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఐటీ, ఈడీ ల్లో కదలికలేవి..?
- చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నారు
- వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలు
- దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆశతో వైసీపీని వీడుతున్నారు
- ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలు ఊచలు లెక్కబెడతారు
- యనమల రామకృష్ణుడు సంచలన వ్యాఖ్యలు





విజయవాడ, మహానాడు: రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలే ఉంటాయనడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. ఎన్సీఎల్టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు.. జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకేనని యనమల వ్యాఖ్యానించారు. ఇది ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే. చివరికి జగన్ సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదమన్నారు.

షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు జగన్ మోహన్ రెడ్డికి ఎక్కడివి అంటూ రామకృష్ణుడు ప్రశ్నించారు. పదేళ్ళల్లో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి..? ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటి అంటూ యనమల ప్రశ్నించారు. 136 డిశ్చార్జి పిటీషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఇలా న్యాయవ్యవస్థకు, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.

జగన్ తీరుతో ఇప్పటికే అనేకమంది వైసీపీని వీడుతున్నారు. సురక్షిత ఆశ్రయం కోసం వేరే పార్టీల్లో చేరుతున్నారు. ఇక భవిష్యత్ లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలేనని యనమల అన్నారు. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో పోటీపడి వైసీపీ నుంచి దూకేస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ! పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకు తోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో జగన్‌తో ఉంటే అది ఆత్మహత్యా సదృశ్యమేనని యనమల రామకృష్ణుడు అన్నారు.

కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశారు.. అన్నగా చెల్లెళ్లను మోసం చేశారు.. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశారు.. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశారు. అవినాష్ రెడ్డిని కాపాడటం కోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశారు. చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదు, ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యారు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నారు, వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయి. ఇప్పుడు ఏకంగా తల్లినీ, చెల్లిని ఏడిపిస్తున్నారు. సీఎంగా గత ఐదేళ్లలో ఎనిమిది లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశారని జగన్ మోహన్ రెడ్డిపై యనమల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.




## ఆంధ్రాలో ఉచిత గ్యాస్ బుకింగ్ రేపటి నుంచి..

విజయవాడ, మహానాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 29 ఉదయం 10 గంటల నుంచి గ్యాస్ బుకింగ్ చేసుకోవచ్చని, గ్యాస్ కనెక్షన్ తో పాటు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉండాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వచ్చే ఏడాది సరస్వతి నది పుష్కరాలు

కాళేశ్వరం: సరస్వతి నదికి వచ్చే ఏడాది పుష్కరాలు రానున్నాయి. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశి



లోకి ప్రవేశించే సమయంలో పుష్కర కాలం ప్రారంభం అవుతుందని కాళేశ్వరం ఆలయ ముఖ్య అర్చకులు కృష్ణ మూర్తి శర్మ, ఫణీంద్ర శర్మలు తెలిపారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించాల్సి ఉంటుందన్నారు. కాగా, పుష్కరాల నిర్వహణ తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## ఎన్.ఎస్.పి కాల్వలపై గండ్లు పూడ్చివేతకు చర్యలు

◆ శాసన సభ్యుడు కృష్ణప్రసాదు ఆదేశాలు

మైలవరం, మహానాడు: మైలవరం నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఎన్.ఎస్.పి) కాల్వలపై అకాల వరదల ధాటికి పడిన గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు అధికారులను ఆదేశించారు. మైలవరం పట్టణంలోని తన ఎన్.ఎస్.పి అధికారులతో సోమవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండపల్లి మేజర్,



జక్కంపూడి మేజర్, చెవుటూరు మేజర్, వెల్వడం మేజర్, జమలాపురం మేజర్, రంగాపురం మేజర్, నూజివీడు, మైలవరం బ్రాంచ్ కాల్వలకు ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలకు పలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు. దాని కారణంగా ఆయకట్టుకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

గండ్లు పూడ్చివేతతో ఎన్.ఎస్.పి జలాలు సవ్యంగా సరఫరా అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నవంబర్ 15 నుంచి సాగర్ జలాలు విడుదల చేయనున్న దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు లేకుండా కాల్వలకు మరమ్మతులు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు సరఫరా చేసి చెరువులను నింపాలన్నారు. రైతులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్.ఎస్.పి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తదితర అధికారులు, స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పాలనలోనే పల్లెలకు మహర్దశ

◆ రూ.4.20 కోట్ల విలువ చేసే పనులకు మంత్రి సంధ్యారాణి శంకుస్థాపన

సాలూరు, మహానాడు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని కూర్మరాజుపేట, కొత్తవలస పంచాయతీలు చంద్రపువలస, చిన్నవలస, గుంద్రపువలస గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చంద్రపువలస నుండి ముగడవలస బీటీ రోడ్డును రూ.60 కోట్లు, చిన్నయ్యవలస నుండి పునికిలవలస జంక్షన్ వరకు రూ.50 లక్షలు, గుంద్రపువలస నుండి ఖరాసువలస వరకు రూ.1.55 కోట్లు వెరసి 3.65 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్నారు. ఈ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. దాగరవలస నుండి ఎగువ దాగరవలస వరకు రూ.2.80 కోట్లతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందని పేర్కొన్నారు. గ్రామాలలోని ప్రజల మౌలిక వసతులకు ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఏర్పడిన 125 రోజులలో రూ 4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టిందని మూడు వేల కి.మీ. మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం, 500 కి.మీ. మేర బీటీ రోడ్ల నిర్మాణం జరగనుందని చెప్పారు. ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తున్నామన్నారు. మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.



మొదటి దఫా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. త్వరలోనే రెండో దఫా నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు.

గత ప్రభుత్వ తప్పిదల వల్ల రాష్ట్రం పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేక అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులకు అధికారం లేకుండా చేయడమే కాకుండా కుంటుపడిన అభివృద్ధికి వారిని బాధ్యులను చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామనికి సర్పంచులకు పూర్తిగా అధికారమిచ్చి సర్పంచులకు గౌరవం ఇచ్చిందని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుస్వామికి ఎదురుదెబ్బ..

### స్టే ఎత్తివేసిన హైకోర్టు

తెలంగాణ: వేణు స్వామికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారంలోగా వేణు కేసులో చర్యలు తీసుకోవచ్చని మహిళా కమిషన్‌కు స్పష్టం హైకోర్టు చేసింది. నాగచైతన్య-శోభిత నిశ్చితార్థం రోజే..



విడాకులు తీసుకుంటారని వేణుస్వామి జ్యోతిష్యం చెప్పారు. దీనిపై ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు విచారణకు రావాలని మహిళా కమిషన్ ఆయనను ఆదేశించింది. దీంతో కమిషన్‌కు అధికారం లేదని వేణు స్టే తెచ్చుకోగా తాజాగా దాన్ని ఎత్తివేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.

## దళపతి విజయ్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు

అమరావతి, మహానాడు: కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు.



“ఎంతోమంది సాధువులు, సిద్ధులకు నెలవైన తమిళనాడులో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నటుడు విజయ్‌కు నా హృదయపూర్వక అభినందనలు” అని చెప్పారు. కాగా, విజయ్ ‘తమిళగ వెట్రి కళగం’ అనే పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. ఆదివారం తొలి రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.









## కార్యకర్తల పట్టుదలతోనే బలమైన పార్టీగా బీజేపీ!


◆ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

విజయవాడ, మహానాడు: భారతీయ జనతా పార్టీ(బీజేపీ)అన్ని రాజకీయ పార్టీలకంటే భిన్నమైన పార్టీ.. ప్రతి ఆరు నెలలకొకసారి కొత్త సభ్యులని చేర్చుకోవటంతో పాటు బూత్ అధ్యక్షులని, మండల అధ్యక్షులని, రాష్ట్ర అధ్యక్షులని ప్రజాస్వామ్యం పద్ధతి ద్వారా ఎన్నుకుని ముందుకి వెళున్నాం.. ప్రధాని మోదీతో సహా అందరు వారి సభ్యత్వాన్ని పునరుద్ధరించుకుంటున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక ఐవీ ప్యాలెస్‌లో సంఘటన్ పర్వ రాష్ట్ర కార్యశాలలో ఆమె ప్రారంభ ఉప న్యాసం ఇచ్చారు. పార్టీ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పాకా సత్యనారాయణ నియామకమయ్యారని పురందేశ్వరి సభ్యులు హర్షధ్వానాలు మధ్య ప్రకటించారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా బిట్రా శివన్నారాయణ, మాజీ ఎమ్మెల్యే మిట్టా పార్థసారథి, సురేష్ రెడ్డిలను నియమించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమె ఇంకా ఏమన్నారంటే.. 2014 లో ఆరు నెలల పాటు సభ్యత్వాన్ని నమోదు చేసాం. ఆన్లైన్ ద్వారా మొదటిసారి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గతంలో 11 కోట్ల సభ్యత్వాన్ని ఆరునెలలో చేశాం. ఇప్పుడు 45 రోజుల్లోనే 22 లక్షల సభ్యత్వాన్ని నమోదు చేశాం. భవిష్యత్ లో బీజేపీని ఒక బలమైన రాజకీయ పార్టీగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్క కార్యకర్త చేసిన కృషి ధన్యవాదాలు. జాతీయ స్థాయిలో పరిపాలనా దక్షత కనబరిచి దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత ప్రధాని మోదీది. ఏపీ లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

తాజాగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ రాష్ట్ర రాజధాని అమరావతి కనెక్టివిటీ కొరకు రైల్వే నిర్మాణం చేపట్టడం సంతోషకరం. రోడ్ల నిర్మాణం కోసం కేంద్రం సహకారం అందిస్తోంది. గత ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చిన నిధులని పక్క దారి పట్టించిన విధానాన్ని పవన్ కల్యాణ్ సైతం గ్రామ సభల్లో వివరించారు. దేశంలో ఎన్డీఏ ఉండాలి... రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఉండాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, సభ్యత్వ ప్రముఖ్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, ఎమ్మెల్యే లు సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, డాక్టర్ పార్థసారథి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సాగి కాశీ విశ్వనాథ్ రాజు వేదికను అలంకరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024






## వరద బాధితుల కోసం
# స్పందిస్తున్న సహృదయ నేస్తాలు

**అమరావతి, మహానాడు:** వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు సహృదయ నేస్తాలు స్పందిస్తున్నాయి. ముఖ్య మంత్రి సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయు డుని సచివాలయంలో సోమవారం కలిసి పలువురు చెక్కులు అందించారు. రేమండ్ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ సింఘానియా రూ. 2 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా జోనల్ హెడ్ జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, జోనల్ డిప్యూటీ మేనేజర్ సుధాకర్ రూ.1 కోటి, గంగవరపు విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రూ.65 లక్షలు, రాష్ట్రీయ సేవా సమితి తరపున జనరల్ సెక్రటరీ వెంకటరత్నం, జాయింట్ సెక్రటరీ డాక్టర్ మమత, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, సాయిబాబా రూ.50 లక్షలు, మద్దిపట్ల కృష్ణా, ఎన్ఆర్ఐ రూ.10 లక్షలు, థామస్య రూ.1 లక్షా 75 వేలు, కొర్రపాటి సురేంద్ర రూ.1 లక్షా 50 వేలు, తులసీ కృష్ణమూర్తి రూ.1 లక్షా 18 వేలు, కె.రమేష్ రూ.1 లక్షా 116, కె.నారాయణ రూ.1 లక్ష, ఎస్ఎల్ఎన్ శాస్త్రి రూ.70 వేలు, కోలా మన్మధరావు రూ.50 వేలు, విజయవాడ పడమటలోని విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రూ.50 వేలు, నరేంద్ర రూ.50 వేలు, రాజశేఖర్ రూ.50 వేలు, కోనేరు వెంకటరామ్ రూ.25 వేలు విరాళాలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.









## హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన ముగ్గురు న్యాయమూర్తులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈమేరకు సోమవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో మహేశ్వరరావు కుంచెం (అలియాస్ కుంచం), తూటా చంద్ర ధన శేఖర్ (అలియాస్ టిసిడి శేఖర్), చల్లా గుణరంజన్ లచే అదనపు న్యాయమూర్తులుగా చీఫ్ జస్టిస్ ఠాకూర్ ప్రమాణం చేయించారు.

హైకోర్టులో అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలోని పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వై.లక్ష్మణరావు, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం ఆస్టిన్ చేరిన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ కు ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు.

## 'ఈవీ' పెట్టుబడులకు
# అనంతపురం అమోఘం!

మొదటి పేజీ తరువాయి..

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వాన 2029 నాటికి ఎపిలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.

మా లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల సహాయ, సహకారాలు అవసరమని అన్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు, కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలను రాష్ట్రానికి రప్పించారు. ఇప్పుడు ఎలక్ట్రికల్ వెహికల్స్ తయారీ, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ రంగాలపై ఆయన దృష్టిసారించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా టెస్లా ఈవీ తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుంది. ప్రగతిశీల నాయకత్వంలో పరిశ్రమలకు అనుకూలమైన సులభతరమైన విధానాలు ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాలను అమర్చడంలో భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ ఆశయాలకు అనుగుణంగా రెన్యువబుల్ ఎనర్జీపై దృష్టిసారిస్తే సహకారం అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ రాబోయే డేటా సెంటర్, ఐటీ హబ్‌లకు వినూత్న బ్యాటరీ పవర్ స్టోరేజి పరిష్కారాలు అవసరం, టెస్లా ఏపీకి వస్తే ఈ రంగంలో కీలకపాత్ర వహించే అవకాశం ఉంటుంది. రాష్ట్రవ్యాప్త ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, సూపర్‌చార్జింగ్ టెక్నాలజీ అమలులో భాగస్వామ్యం వహించండి. ఆర్ అండ్ డి, ఇన్నోవేషన్‌లో కీలక పాత్ర పోషిస్తూ, స్థిరమైన ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిన టెస్లా... ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంట ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.

















# ప్రతి బాధితుడికీ పరిహారం అందించాం..

- వరద బాధితులకు అపోహలు వద్దు
- అర్హులైన బాధితులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇప్పటికీ ఉంది
- సీఎం ఆదేశాలతో బాధితులకు మెరుగైన సాయం అందింది
- ఏ ఒక్కరికీ సాయం రాలేదనే ప్రశ్నే లేకుండా పరిహారం పంపిణీ
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందజేశాం
- దుష్ప్రచారాలు నమ్మకండి
- ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

**అమరావతి, మహానాడు:** విజయవాడలో వరదలకు దెబ్బతిన్న ప్రతి బాధితుడికి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పరిహారం అందించిందని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరద బాధితులు తమకు న్యాయంగా అందాల్సిన పరిహారం పొందడానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించి, నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పరిహారం అందజేసి అండగా నిలిచిందన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో వ్యవహ రించి, బాధితుల పట్ల ఎంతో ఉదారంగా వ్యవహరించడమే కాకుండా, ఏ ఒక్క బాధితుడికి కూడా పరిహారం అందలేదన్న మాటే వినిపించకూడదని అధికారులను ఆదేశించారని, ఆయన ఆదేశాల ప్రకారం బాధితులం దరికీ పరిహారం అందజేశామని చెప్పారు.



వరదల్లో నష్టపోయిన బాధితుల వివరాలన్నీ అత్యంత పారదర్శకంగా గ్రామ వార్డు సచివాలయల్లో ప్రదర్శించి వారికి పరిహారం అందజేశామన్నారు. మొత్తం రూ.238.38 కోట్లు 1,46,318 మంది బాధితులకు నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేశామని తెలిపారు. వరద పరిహారం పొందాల్సిన బాధితుల్లో చాలా మంది తమ బ్యాంకు ఖాతాల్లో పొరబాట్లు ఉండటం, సరైన వివరాలు అందించకపోవడంతో వాటిని మళ్లీ తనిఖీ చేసి, ఆ పొరబాట్లన్నీ సరిదిద్ది, ఇతర సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించి నేరుగా బాధితుల ఖాతాల్లోనే నగదు జమ చేశామన్నారు.

### కలెక్టరేట్‌లోనే సీఎం మకాం

విజయవాడకు వరదలు వచ్చిన సమయంలో దేశంలో ఏ ముఖ్యమంత్రి స్పందించని రీతిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారని చెప్పారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయాన్నే సీఎం కార్యాలయంగా మార్చుకుని 10 రోజుల పాటు రేయింబవళ్లు అక్కడే సీఎం ఉండి, వరద సహాయక చర్యలను పర్యవేక్షించారని సిసోడియా తెలిపారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో మళ్లీ మామూలు స్థితి వచ్చిన తరువాతే ముఖ్యమంత్రి కలెక్టరేట్ వదలి ఇంటికి వెళ్లారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రేయింబవళ్లు శ్రమించి వరద బాధితులకు సహాయక చర్యలు అందించారన్నారు.

### నిబంధనలకు మించి సాయం

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం మాన వతా దృష్టితో వ్యవహరించిందన్నారు. వరద బాధితులకు సాయం అందించడంలో ఉదారంగా వ్యవహరించి, ఎన్.డి.ఆర్.ఎఫ్ నిబంధనలకు మించి సాయం అందించా మన్నారు. బాధితులందరికీ ప్రయోజనం చేకూర్చాలన్నదే ప్రభుత్వ ఆశయమబని, దానికి అనుగుణంగా ప్రత్యేక జీఓ జారీ చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఏ ఒక్క బాధితుడికీ సాయం అందలేదనే ప్రశ్న తలెత్తకుండా యంత్రాంగం పరిహారం అందజేసిం దన్నారు.

### ఇప్పటికీ అవకాశముంది

వరద బాధితులందరికీ నష్టపరిహారం అత్యంత పారదర్శకంగా అందించామని సిసోడియా వెల్లడించారు. ఇప్పటికీ కూడా ఎవరైనా అర్హులైన బాధితులకు ఎక్కడైనా పరిహారం అందలేదంటే వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశముందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నష్టం అంచనా వేసే సమయంలో ఇంట్లో లేని బాధితుల ఫిర్యాదుల నమోదుకు మరోసారి అవకాశం కల్పించామన్నారు. బాధితులు తమ పేర్లను నమోదు చేసుకోవడం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (Public Grievance Redressal System) ఏర్పాటు చేశామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో బాధితులకు తగినంత న్యాయం చేశామని, బాధితులు కూడా వంద శాతం సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

### ప్రత్యేక జీఓతో సడలింపులు

జీఓ నెంబరు 5 ప్రకారం ప్రకృతి వైపరీత్యాల కార ణంగా రెండు రోజులు అంతకంటే ఎక్కువ కాలం ఇళ్లు ముంపునకుగురై లేదా దెబ్బతిన్న కుటుంబాలకు మాత్రమే పరిహారం అందజేయడానికి వీలవుతుంది. అయితే దీనివల్ల వరద బాధితులు చాలా మంది నష్టపోయే ప్రమాదముండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితుల పక్షాన నిలబడి జీఓలో సడలింపులు చేసేలా ఆదేశాలిచ్చారన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్. నిబం ధనల కిందకు రాని చిరు వ్యాపారులు, ఎం.ఎస్. ఎంఈలు, దెబ్బతిన్న వాహనాలు అన్నిటికీ పరిహారం అందేలా నిబంధనలకు సడలిస్తూ ప్రభుత్వం జీఓ నెంబరు 13ను జారీ చేసి బాధితులందర్నీ ఆదుకుందని తెలిపారు.

### పెంచిన పరిహారం వివరాలు..

గతంలో మాదిరిగా కాకుండా ఈ వరదల్లో నష్ట పోయిన బాధితులకు పరిహారాన్ని ప్రభుత్వం గణనీ యంగా పెంచడమే కాకుండా ఆ ప్రకారమే బాధితులకు నష్ట పరిహారం చెల్లించింది. పెంచిన పరిహారం వివరాలు ఇవి:

- నీటమునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ. 25,000/-
- నీటమునిగిన మొదటి అంతస్తు మరియు అంతకంటే పైఅంతస్తుల ఇళ్లకు రూ. 10,000/-
- చిన్న వ్యాపార (కిరాణా దుకాణాలు, రెస్టారెంట్లు, సర్వీస్ షాపులు మొదలైనవి) షాపులకు రూ. 25,000/-
- రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలకు (రూ. 40 లక్షల టర్నోవర్) రూ. 50,000/-
- రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలకు (రూ. 40 లక్షల నుండి రూ. 1.50 కోట్ల టర్నోవర్) రూ. 1,00,000/-
- రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలకు (రూ. 1.50 కోట్లకు పైగా టర్నోవర్) రూ. 1,50,000/-
- దెబ్బతిన్న రెండు చక్రాల వాహనాలకు వాహనంకు రూ. 3,000/-
- దెబ్బతిన్న మోటరైజ్డ్ మూడు చక్రాల వాహనాలకు (ఆటో రిక్షాలు) రూ. 10,000/-
- పుష్ కార్ట్‌లకు రూ. 20,000/-

### ఉచితంగా మరమ్మతులు, బీమా

వరదల్లో పాడైపోయిన గృహోపకరణాలు, ఎలక్ట్రా నిక్స్ వస్తువుల మరమ్మతులు కూడా ప్రభుత్వం ఎలాంటి సర్వీసు ఛార్జీలు లేకుండా బాధితులకు పూర్తి ఉచితంగా చేయించిందని సిసోడియా చెప్పారు. వాహనాలు, దెబ్బ తిన్న ఆస్తులకు సంబంధించి బీమా సంస్థలతో మాట్లాడి బాధితులకు 98 శాతం బీమా క్లెయిములు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

### వదంతులు నమ్మొద్దు

వరద బాధితులకు పరిహారం అత్యంత పారదర్శ కంగా అందించామని, ఇంకా ఎవరికైనా అందకపోతే వారు అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకొచ్చి పరిహారం పొందవచ్చని సిసోడియా చెప్పారు. అయితే, కొంతమంది వరద పరిహారంపై చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్క బాధితుడికి కూడా అన్యాయం జరగకుండా చూడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ప్రజలు అపోహలను విడనాడాలని ఆర్.పి. సిసోడియా వారిని కోరారు.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 ||

## ఎమ్మెల్యే చెబితేనే కోడెల విగ్రహం తొలగించాం!

◆ సూపరెంటెండెంట్ వివరణ

**నరసరావుపేట, మహానాడు:** పల్నాడు జిల్లా, నరసరావుపేట మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల కోడెల వర్ధంతి సందర్భంగా లింగంగుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కోడెల విగ్రహం ఏర్పాటు చేశారు. అయితే, దీనిని రాత్రికి రాత్రే అధికారులు తొలగించారు. దీంతో కోడెల అభిమానులు అగ్గిమీద గుగ్గిలమయ్యారు. విగ్రహం మాయంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి సూపరెంటెండెంట్ మంత్రు నాయక్‌ని ఘెరావ్ చేశారు. ఆయన కార్యాలయంలోనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అరవింద బాబు చెబితేనే విగ్రహం తొలగించామని



సూపరెంటెండెంట్ వివరణ ఇచ్చారు.




## టీడీపీలో చేరి ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలి

- గన్నే ప్రసాద్ (అన్నా)

**విజయవాడ, మహానాడు:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 41, 42 డివిజన్ భవానీపురంలో సోమవారం క్లస్టర్ ఇన్‌చార్జి యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సభ్యత్వ నమోదు శిబిరాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గన్నే ప్రసాద్ (అన్నా) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరి రాష్ట్ర ప్రగతిలో ప్రజలు ముఖ్యమంగా యువత భాగస్వామ్యం కావాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం జాబ్ ఫస్ట్ లక్ష్యంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ విధంగా ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవడంతో పాటు టీడీపీ సభ్యత్వంతో పార్టీ అందించే ప్రయోజనాలను యువతకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి పశ్చిమ నియోజకవర్గం కోర్డినేటర్ శ్రవంతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లాడ్జిలో ప్రియురాలితో నెల్లూరు ఎంపీడీవో శృంగారం!

◆ పట్టుకున్న కుటుంబ సభ్యులు

**నెల్లూరు, మహానాడు:** నెల్లూరు జిల్లాలో ఎంపీడీవోగా పనిచేస్తున్న అధికారి ఒకరు గత సార్వత్రిక ఎన్నికల సమయంలో బదిలీపై చిత్తూరు జిల్లా వెళ్ళారు. అక్కడ అధికారికి ఏఎన్ఎంతో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి ఆయన తన కుటుంబానికి దూరమై, భార్యాపిల్లల్ని పట్టించుకోవడం మానేశారు. కనీసం ఇంటికి కూడా వెళ్ళలేదు. ఈ పరిణామంతో కుటుంబీకులు ఆయన కదలికలపై నిఘా పెట్టి, ఆదివారం మధ్యాహ్నం ఒంగోలులోని ఒక లాడ్జిలో ఉన్నట్టు గుర్తించి, భార్య, కుమార్తె, కుమారుడు అక్కడికి చేరుకున్నారు. ఎంపీడీవో ను ప్రియురాలి సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న ఒంగోలు రూరల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి, అందరినీ స్టేషన్ కి తీసుకువెళ్ళారు. కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించివేశారు.




విజయవాడ ధర్నా చౌక్‌లో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా జరిగింది. వీరి ఆందోళనకు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, తదితరులు మద్దతు తెలిపారు.



## కులగణన చేసే అధికారం రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వడం లేదు?

- ◆ ప్రభుత్వం బీసీ కులగణనపై ముందుకు వెళ్ళాలి
- ◆ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పింది
- ◆ బీసీ డిక్లరేషన్ వలనే బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు
- ◆ మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్,మహానాడు:** ఏ పార్టీ నోట విన్నా ఓబీసీలకు అన్యాయం జరిగిందని అంటున్నాయి. రాహుల్ గాంధీ,ఆర్.ఎస్.ఎస్,బీజేపీ పార్టీలు ఓబీసీ గురించి మాట్లాడుతున్నాయి. ఇన్నిఏళ్ళు దేశాన్ని పరిపాలించింది కాంగ్రెస్,బీజేపీ పార్టీలు. ఇప్పుడు ఓబీసీ కులగణన వీళ్లకు గుర్తుకు వచ్చింది. బ్రిటీష్ కాలంలో కులగణన జరిగింది. జంతువులకు లెక్కలు ఉన్నాయి. 65 శాతం ఉన్న ఓబీసీల కులగణన ఎంతో తెలియదు. ఓబీసీల కులగణన జరిగితే ప్రభుత్వాలపై తిరుగుబాటు వస్తుందని భయపడ్డారు. కులగణన చేసే అధి కారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. బీహార్,మహారాష్ట్ర ఓబీసీ కులగణన చేస్తామంటే కేంద్రం ఒప్పుకోలేదు. ఓబీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్రం నెర వేర్చాలి. బీహార్‌లో 63.1శాతం ఓబీసీలు ఉన్నట్లుగా కులగణనలో తేలింది. మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలి. దేశంలో అన్ని వర్గాల లెక్కలు ఉండాలి. కులగణన చేసే అధికారం రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వడం లేదు? తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పింది. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ వలనే బీసీలు కాంగ్రెస్ పార్టీకిఓట్లు వేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనపై ముందుకు వెళ్ళాలి. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో ఏదో సాకుతో తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు.

## నాణ్యమైన ఉన్నత విద్యను ఇంటింటికీ అందించడమే ప్రధాన లక్ష్యం

◆ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

తెలంగాణలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన విద్యను టి-సాట్ ద్వార అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని టి-సాట్ కార్యాలయాన్ని ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఇ.పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తో కలిసి సోమవారం సందర్శించారు.

టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బాలకిష్టారెడ్డి బృందానికి ఈ సందర్భంగా స్వాగతం పలికారు. సీఈవో తన ఛాంబర్ లో టి-సాట్ పనితీరు, ప్రాథమిక, ఇంటర్మీడియట్, పోటీ పరీక్షలు, ఇతర విభాగాలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో బాలకిష్టారెడ్డి బృందానికి వివరించారు. ఉన్నత విద్యలో భాగమైన విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలకు సంబంధించి టి-సాట్ వేదికను ఉపయోగించుకోవాలని కోరారు.

భవిష్యత్ లో నాణ్యమైన డిజిటల్ కంటెంట్ ను ఉన్నత విద్యనభ్యసించే వారికి అందించే విధంగా ఉమ్మడి ప్రణాళికను సిద్ధం చేసుకుందామని, ఉన్నత విద్యామండలి విడుదల చేసే పరీక్షా ఫలితాలను టి-సాట్ వెబ్ సైట్ ద్వార విడుదల చేయాలని సీఈవో



వేణుగోపాల్ రెడ్డి కోరగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి సానుకూలం వ్యక్తం చేశారు.

అనంతరం టి-సాట్ కార్యాలయంలోని స్టూడియో లతో పాటు వివిధ విభాగాలను ఛైర్మన్ బృందం కలియ తిరిగి టి-సాట్ మౌళిక సదుపాయాలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లా డుతూ నాణ్యమైన, విలువైన విద్యను తెలంగాణాలోని ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తికీ అందించాలన్నదే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

ఉన్నత విద్యా మండలి 52 మాడ్యూల్స్‌లో ఉన్నత విద్యకు సంబంధించిన కంటెంట్ అందుబాటులోకి తెచ్చే విధంగా సిద్దం చేస్తున్నామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం తమపై ఉంచిన బాధ్యతలకు అనుగుణంగా విద్యరంగాన్ని పటిష్టం చేస్తామని, ఆ ప్రక్రియలో భాగంగా టి-సాట్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

## ఇళ్లు కోల్పోయిన చిన్నారి వేదశ్రీ కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

- ◆ చిన్నారికి పుస్తకాలు అందించి ధైర్యం చెప్పిన కేటీఆర్
- ◆ హైడ్రా కూల్చివేతల బాధితుల వద్దకు కేటీఆర్
- ◆ ఆరోజు ఘటనను కేటీఆర్‌కు వివరించిన బాధిత కుటుంబం
- ◆ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా

**హైదరాబాద్,మహానాడు:**

హైడ్రా కూల్చివేతల కారణంగా ఇంటితో తన పుస్తకాలు కోల్పోయిన చిన్నారి వేదశ్రీ కుటుంబాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వేదశ్రీతో మాట్లాడి ఇళ్లు కూల్చి వేసిన రోజు ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు కోల్పోయిన వేదశ్రీకి పుస్తకాలతో పాటు బ్యాగులను అందించారు. వారి కుటుంబానికి కూడా కేటీఆర్ ఆర్థికసాయం అందించారు.

ఈ సందర్భంగా హైడ్రా కూల్చివేతల కారణంగా మా పిల్లలు, కుటుంబం మొత్తం రోడ్డున పడిందని కేటీఆర్ కు వేదశ్రీ కుటుంబ సభ్యులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిన రిజిస్ట్రేషన్లలో కట్టుకున్న ఇళ్లను కూల్చివేస్తూ పేదల పట్ల రేవంత్ సర్కార్ నిర్దయగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. సడెన్‌గా వచ్చి పేదల ఇండ్లను అప్పటికప్పుడు కూల్చివేయటమనేది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పేదలు అన్న మానవత్వం కూడా చూపించకుండా ఈ ప్రభుత్వం





చేస్తున్న అరాచాలకు తప్పకుండా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. వేదశ్రీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా బాధితులందరికీ భారత రాష్ట్ర సమితి తరఫున న్యాయ సాయం అందిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు.



నరేంద్రపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రాజనగరం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, టిడిపి నాయకులు కార్యకర్తలు



మోమిన్ పేట నందివాగు ప్రాజెక్ట్, వికారాబాద్ మండలం గొట్టిమొక్కుల సమీపంలోని సర్పన్‌పల్లి ప్రాజెక్టలలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న చేప పిల్లలను విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్



## కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ టీడీపీ!

◆ మంత్రి సవిత

**గోరంట్ల, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అధిష్ఠానం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పార్టీ కార్యాలయంలో గోరంట్ల మండల నాయకులతో సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ, చేనేత, జౌలి శాఖ మంత్రి సవిత హాజరై, మాట్లాడారు. పార్టీ అంటే ప్రాణంపెట్టే నిజాయితీ, సత్తా గల కార్యకర్తలు ఒక్క తెలుగు దేశం పార్టీకే సొంతం అని, కార్యకర్తల కుటుంబ సంక్షేమాన్ని బాధ్యతగా భావించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్య, ఉపాధి కోసం సాయం అందించనుందన్నారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తల సంక్షేమం చూసే పార్టీ ఇదని, సభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టించేలా పనిచేద్దామని మంత్రి పిలుపిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరాకాష్ఠకు జగన్ ధనదాహం!


- ◆ అధికారం కోల్పోయిన మాజీ సీఎంకు మతి భ్రమించింది
- ◆ అబద్ధాలతో ప్రజలను నమ్మించాలని వైసీపీ అధినేత ఆరోపణలు
- ◆ జగన్ వద్ద అంబానీ, అదానీ, టాటా, బిర్లాలకు లేనన్ని ఆస్తులు
- ◆ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ. లక్షల కోట్లు దోచిన జగన్
- ◆ వైఎస్ హత్య వెనుక చంద్రబాబు హస్తం ఉందని ఆరోపణలు
- ◆ విజయసాయి, జగన్ గత ఐదేళ్లు గాడిదల్ని కాశారా?
- ◆ నిప్పులు చెరిగిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి

**మంగళగిరి, మహానాడు:**

మాజీ సీఎం జగన్ రెడ్డికి అవినీతి, ధనదాహం, అధికార పిచ్చి పరాకాష్ఠకు చేరిందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసత్యాలతో ప్రజలను నమ్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ ఆరోపణలు చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార ఆక్రందన చూస్తే రాష్ట్ర ప్రజలకు భయం వేస్తోంది. అయిదేళ్ళు రాష్ట్ర ప్రజలను తొక్కిపెట్టి, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, రాష్ట్రాన్ని అప్పులతో సర్వనాశనం చేసి, మళ్ళీ ఈ రోజు అధికారం కోసం ప్రజల్లోకి వచ్చి, అధికారం ఎప్పుడెప్పుడు వస్తుందా అని పాకులాడు తున్నారు. మళ్ళీ జగన్ రెడ్డికి అధికారం ఇస్తే మనల్ని బతకనిస్తాడా? అని ప్రజలు భయపడిపోతున్నారన్నారు.

### 20 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లు ఎలా వచ్చాయి జగన్ రెడ్డి?

2004లో జగన్ ఐటీ డిక్లరేషన్ కేవలం రూ. 9 లక్షలే, నేడు జగన్ ఆస్తులు రూ. 8 లక్షల కోట్లు! ఇవన్నీ ఎలా వచ్చాయో జగన్



సమాధానం చెప్పాలి. 2024లో జగన్మోహన్ రెడ్డి కుటుంబ ఆస్తుల విలువ దాదాపు రూ.800 కోట్లు చూపించారు, అంటే అనతి కాలంలో ఇంత సంపాదించారంటే ఎంత అవినీతి చేసి ఉంటారో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. అంబానీ, టాటా లాంటి వారికి కూడా సాధ్యపడలేదు. ఇంత తక్కువ సమయంలో ఇంత ఎత్తుకి ఎదగడానికి కారణం... జగన్మోహన్ రెడ్డిది అవినీతి సంపాదన. ఇంతపెద్ద ఎత్తున అవినీతిచేసి రాష్ట్రాన్ని దోచుకోవడానికి 2027లో జమిలి ఎన్నికలు వస్తాయి ప్రజలు సిద్ధంగా ఉండాలని మాట్లాడుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి మతి భ్రమించి పిచ్చిగా మాట్లాడుతున్నారు. మరోసారి ప్రజలను వంచన చేయడానికి, రాష్ట్రాన్ని నాశనం చేయడానికి జగన్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు.

### కన్నతల్లి అంటేనే లెక్కలేని జగన్‌కి ప్రజలు ఓ లెక్కా?

ప్రజాస్వామ్యంలో బతగడానికి జగన్మోహన్ రెడ్డికి అర్హత ఉందా అని ఆలోచించుకోవాలి. ఇంత అవినీతి చేసి, తల్లి, చెల్లిని మోసం చేసిన వ్యక్తి మళ్ళీ ప్రజలలోకి ఏ విధంగా వస్తాడు? తల్లే జగన్మోహన్ రెడ్డికి లెక్కలేనప్పుడు రాష్ట్ర ప్రజలు ఒక లెక్కా? ప్రజలు ఈ విషయాలను కూడా ఆలోచించాలి. నవరత్నాలు పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారు.. నవమోసాలు మోసిన తల్లిని కూడా మోసం చేశారు అంటే జగన్మోహన్ రెడ్డి ఎలాంటి ఆలోచనలు చేస్తారో అర్థం చేసుకోవచ్చన్నారు.

### డ్రగ్స్, గంజాయి కంటే జగన్ ప్రమాదం

అవినీతిపరులందరికీ జగన్ రెడ్డి ఒక ఆదర్శం. గంజాయి, డ్రగ్స్ కంటే జగన్మోహన్ రెడ్డి అవినీతి, దోపిడీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం. తల్లిని, చెల్లిని మోసం చేసి రాష్ట్రంలో ఓ పెద్ద అవినీతిపరుడిగా జగన్ నీచుడుగా మిగిలిపోయారు. నేడు దేశం ఇలాంటి వాళ్ళని చూసి సిగ్గుతో తలదించుకునే పరిస్థితి. వైఎస్ హత్య వెనుక చంద్రబాబు హస్తం ఉందని చెప్పే విజయసాయిరెడ్డి, జగన్ రెడ్డి... గత ఐదేళ్లు గాడిదల్ని కాశారా? తల్లి చెల్లికి సమాధానం చెప్పలేక చంద్రబాబు పేరు తీసుకువస్తూ డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు. చంద్రబాబు తన ఆస్తులను కుటుంబ సభ్యులకు ఇచ్చారు..కావాలంటే డాక్యుమెంట్లు చూసుకోవచ్చన్నారు.

### అవినీతికి జగన్ రెడ్డి బ్రాండ్

చంద్రబాబు జగన్ రెడ్డిలా అవినీతి చేసివుంటే ఈ రాష్ట్రం ఇలా ఉండేది కాదు... ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న ఒక బ్రాండ్ చంద్రబాబు. షర్మిల రెడ్డికి సమాధానం చెప్పలేక చంద్రబాబు గురించి విజయసాయి రెడ్డినీచంగా రాజశేఖర్‌రెడ్డి మృతితో ఇరికించి మాట్లాడు తున్నారు. తొందర్లోనే విజయసాయి రెడ్డి అప్రూవర్‌గా మారి జగన్మోహన్ రెడ్డిని జైలుకి పంపుతారు. 20 ఏళ్లలో తండ్రి అధికారం, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్ ప్రో కో, ఇసుక, మద్యం, భూ మాఫియా ద్వారా అత్యంత ధనిక సీఎంగా రికార్డుల్లోకి జగన్ ఎక్కారు. మాఫియా ప్రపంచానికి జగన్ రెడ్డి స్ఫూర్తిగా నిలుస్తారని శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

జగన్మోహన్ రెడ్డి లాంటి అవినీతిపరులకు చంద్రబాబు కంటి మీద కునుకు లేకుండా చేస్తారు. జగన్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉంది. జగన్మోహన్ రెడ్డి తల్లికి చెల్లికి చేసిన ద్రోహానికి ప్రజలకు సమాధానం చెప్పాలి. తల్లి మీద కేసులు పెట్టే చరిత్ర జగన్మోహన్ రెడ్డి ఇంట్లోనే ఉంది, ఏ ఇంట్లో ఉండదు. ధనదాహంతో జగన్ చేసే దుర్మార్గాలన్నీ ఏదో ఒకరోజున ప్రజాగ్రహజ్వాలల్లో దహనంకాక తప్పదని శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

07

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 ||

# ఐఎంఏ ఎన్నికల్లో డెమోక్రటిక్ అలయన్స్ విజయం

- ఐ ఎం ఎ జోన్ 2 స్టేట్ ప్రెసిడెంట్‌గా పి. కిషన్



హైదరాబాద్,మహానాడు: తెలంగాణ ఐఎంఏ ఎన్నికల్లో డెమోక్రటిక్ అలయన్స్ సంబంధించిన వైద్యులు పలు కీలక పదవుల్లో విజయం సాధించారు. ఐఎంఎ జోన్ 2 స్టేట్ ప్రెసిడెంట్‌గా పి.కిషన్, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ గురువారెడ్డి ఎన్నికయ్యారు. 2024-26 సంవత్సరాలకు గాను సెక్రటరీగా వి.అశోక్, ఫైనాన్స్ సెక్రటరీగా దయాల్ సింగ్, జాయింట్ జాయింట్ సెక్రటరీగా టీ.వీ. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎంఎల్‌ఎన్ రెడ్డి, జోన్3 వైస్ ప్రెసిడెంట్‌గా బీ. శ్రీనివాస రావు, జోన్ వన్ జాయింట్ సెక్రెటరీగా పి. శరత్ చంద్ర రావు, ఐ ఎం ఎసీజీపీగా వీ.ఎస్.రావు, జోన్1 జాయింట్ సెక్రటరీ బీ.వెంకటేశ్వర రావు, జోన్ 2 జాయింట్ సెక్రెటరీగా పి.రామ్‌కిరణ్ విజయం సాధించారు.



# హరీష్ నామినేషన్ ఎందుకు తిరస్కరించారు?

- క్రిష్ణారెడ్డి, గీతారెడ్డిని కేసీఆర్ పీఏసీ చైర్మన్లుగా చేశారు
- కేంద్రంలో రాహుల్ గాంధీ సూచించిన కె.సి.వేణుగోపాల్ పీఏసీ చైర్మన్ అయ్యారు
- కేసీఆర్ సూచించిన హరీష్ రావును పీఏసీ చైర్మన్ ను చేయాలి
- పీఏసీ సభ్యులు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎవరిని సూచిస్తే వారిని పీఏసీ చైర్మన్‌గా కేసీఆర్ నియమించారు. క్రిష్ణారెడ్డి, గీతారెడ్డిని పీఏసీ చైర్మన్లుగా చేశాము. కేంద్రంలో రాహుల్ గాంధీ సూచించిన కె.సి.వేణుగోపాల్ పీఏసీ చైర్మన్ అయ్యారు.

హరీష్ రావు నామినేషన్ ఎందుకు తిరస్కరించారని మేము అడిగాము. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత కేసీఆర్ సూచించిన హరీష్ రావును పీఏసీ చైర్మన్ ను చేయాలి. అరికెపూడి గాంధీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని మంత్రి శ్రీధర్ బాబు అంటున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధిష్ఠానానికి లేఖ రాశారు.

పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలతో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ చెప్పిందని మహేష్ కుమార్ గౌడ్ అంటున్నారు. ఆస్తులు కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలు పార్టీ మారారని పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ చెప్పారు. సంప్రదాయాలకు విరుద్ధంగా పీఏసీ చైర్మన్‌ను నియమించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలి. కేసీఆర్ సూచించిన వారిని పీఏసీ చైర్మన్ గా నియమించాలి.

### కాంగ్రెస్ బుల్డోజ్ పాలిటిక్స్: ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బుల్డోజ్ పాలిటిక్స్ చేస్తోంది. అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్ గా అక్రమంగా నియమించారు. పీఏసీ చైర్మన్ గా ఎవరు ఉండాలో నిర్ణయం తీసుకునే అధికారం కేసీఆర్ కు ఉంది. అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పే అధికారం కాంగ్రెస్ నేతలకు లేదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు చెప్పినా చర్యలు తీసుకోలేదు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి మండలి చీఫ్ విప్ ఇచ్చారు. అరికెపూడి గాంధీ,పట్నం మహేందర్ రెడ్డిని అడ్డం పెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సాంప్రదాయాలకు ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

### ప్రజాస్వామ్య సూత్రాలకు తిలోదకాలు :ఎమ్మెల్సీ ఎల్.రమణ

ప్రజాస్వామ్య సూత్రాలకు ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. ప్రభుత్వంలో పీఏసీ చైర్మన్ పదవి కీలకంగా ఉంటుంది. ప్రభుత్వం చేసిన ఖర్చులపై పీఏసీలో చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ ఇచ్చారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని మీకు అనుకూలంగా ఉన్న అరికెపూడి గాంధీకి ఎట్లా పీఏసీ చైర్మన్ పదవి ఇస్తారు?

# విద్యుత్ ఛార్జీలు పెంచితే ఉద్యమిస్తాం

- ఛార్జీల పెంపు 70 శాతం వినియోగదార్లపై ప్రభావం
- ప్రతి నెలా ఏకంగా రూ.400 భారం పడుతుంది
- వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు,మహానాడు:

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించి, ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తూ, నెలకు రూ.200 లబ్ధి చేకూరుస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటిస్తున్న ప్రభుత్వం, మరోవైపు విద్యుత్ ఛార్జీల మోత మోగిస్తోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆక్షేపించారు. విద్యుత్ ఛార్జీల పెంపు 70 శాతం వినియోగదార్లపై ప్రభావం చూపుతుందన్న ఆయన, ప్రతి కుటుంబంపై నెలకు రూ.400 భారం పడుతుందని వెల్లడించారు. అలా ఒక చేయితో రూ.200 ఇస్తూ, మరో చేయితో రూ.400 లాక్కుంటున్నారని దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే విరమించాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే, ఛార్జీలు పెంచితే ఊర్కోబోమని, ఉద్యమిస్తామని ప్రకటించారు.

అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మర్చి, నాలుగు నెలల్లోనే మాట తప్పారని, ఇది ఏ మాత్రం సరికాదని, కచ్చితంగా 5 ఏళ్లు ఛార్జీలు పెంచొద్దని రాచమల్లు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల వినియోగదారులపై ఏటా రూ.6073 కోట్ల భారం పడుతుందని చెప్పారు.

విద్యుత్ వినియోగదార్లలో 70 శాతం నెలకు 200-300 యూనిట్లు వాడుతున్నారని, అందుకే వారినే టార్గెట్ చేసి, ఛార్జీలు పెంచుతున్నారని ఆక్షేపించారు. ఒక్కో యూనిట్‌కు రూ.1.67 పెంచడం దారుణమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగితే, అయిదేళ్లలో ప్రజలు కనీసం తిండి కూడా తినలేని పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ మహమ్మారి అన్నింటిపై తీవ్ర ప్రభావం చూపినా, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కారణంగా బొగ్గు కొరత ఏర్పడినా, విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో ఎక్కడా లోటు లేకుండా చూశామని రాచమల్లు వెల్లడించారు. చివరి ఏడాది వరకు విద్యుత్ చార్జీలు పెంచని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ, ఈ ప్రభుత్వం నాలుగు నెలలకే ఛార్జీల మోత మోగించడమే కాకుండా, అందుకు గత ప్రభుత్వం కారణమంటూ నిందిస్తున్నారని ఆక్షేపించారు.

తమ హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా, దళిత బిడ్డలకు నెలకు 200 యూనిట్లు, దోభీ ఘాట్లకు ఉచితం, చేనేత మగ్గాలకు 100 యూనిట్లు, సెలూన్లకు 150 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేశామని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ సబ్సిడీ రూపంలో గత ప్రభుత్వ హయాంలో రూ.637 కోట్లు ఇస్తే, అదే చంద్రబాబు హయాంలో 2018-19 మధ్య కేవలం రూ.235 కోట్లు మాత్రమే ఇచ్చారని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వివరించారు.

# ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించాలి

## - ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, మహానాడు: సత్తెనపల్లి పట్టణం రాఘవేంద్ర బాలకుటీర్ పాఠశాలలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు కార్యక్రమం లో సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని, మాట్లాడారు. జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు, మేధావులు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రతిభవంతులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించాలి. విద్యావంతులకు ఉద్యోగాలు లేకుండా చేసింది జగన్.

విద్యా వ్యవస్థల్ని నాశనం చేసిన ఘనత గత ప్రభుత్వానికి చెందుతుంది. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. ప్రతిభావంతులు, మేధావులు అందరూ కూడా ఓటును నమోదు చేసుకోవాలని. జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తోటి గెలిపించాలని అభ్యర్థించారు.




సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, డిఎస్పీ విజయ్ కుమార్, పలువురు సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ రక్తదానంతో నిండు ప్రాణాలు కాపాడవచ్చునని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్త దానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యం మెరుగు అవుతుందని పేర్కొన్నారు.



సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, డిఎస్పీ విజయ్ కుమార్, పలువురు సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ రక్తదానంతో నిండు ప్రాణాలు కాపాడవచ్చునని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్త దానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యం మెరుగు అవుతుందని పేర్కొన్నారు.



భట్టిప్రోలు మండలం, వెల్లటూరులో రూ.70లక్షలతో మంజూరైన దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో గల లోకల్ ఫండ్ సత్రం భవన పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గం శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు. అలాగే చుండూరు మండలం యడ్లపల్లి గ్రామం లో 68 వ స్టేట్ లెవెల్, అండర్ -17 బాల బాలికల చెస్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నక్కా ఆనందబాబు.









# నాడు సుబ్బారెడ్డి అండతో డిఎస్పీగా ప్రమోషన్.. నేడు గూఢచర్యం!

- ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిపై అధికారం అడ్డంపెట్టుకుని మధుసూదన్ యాదవ్ నాడు దౌర్జన్యం
- అధికారుల సాయంతో దేవాలయాల భూములు వైసీపీ నేతలు కబ్జా
- భూ కబ్జాలపై పెద్ద ఎత్తున అర్జీల వెల్లువ.. సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి, మహానాడు:

గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైవీ సుబ్బారెడ్డి సహకారంతో డిఎస్పీగా ప్రమోషన్ పొంది.. పేదల ఇళ్ల స్థలాలు కొట్టేయడం, అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి దండుకోవడం, కాల్ మనీ వ్యాపారిలా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం.. నేటికి వైసీపీ నేతలకు తొత్తుగా వ్యవహరిస్తూ చంద్రబాబు నాయుడు పర్యటనలు, ఇతర మంత్రులు, అధికారుల సమాచారాన్ని వైసీపీ నేతలకు అందజేస్తున్నారని.. ఇతనిపై శాఖాపరమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన జె. సుధీర్ అనే వ్యక్తి సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. అర్జీ స్వీకరించిన నేతలు మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, బుచ్చిరాంప్రసాద్ లు విచారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేశారు.

- నేను ఎస్సీ మాదిగ కులంకు చెందిన వాడనని.. గతంలో వైసీపీ నేతలు బుర్రా మధుసూదన్ యాదవ్ అయన అనుచరులు నా పొలం వద్దకు వచ్చి బలవంతంగా కంచెను తొలగించి దౌర్జన్యానికి దిగారు. భూమిపై కోర్టులో స్టే ఆర్డర్ ఉన్నా.. లెక్క చేయకుండా జేసీబీతో కంచెను ధ్వంసం చేశారు. దాంతో రూ. 35 లక్షల వరకు నష్టం వాటిల్లింది.. నాడు పోలీసులు లంచం తీసుకుని వైసీపీ నేతలకు వత్తాసు పలికారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలి అని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం నల్లమడుగు గ్రామానికి చెందిన సూరి పోగు సామ్యూల్ నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ ను సర్వ నాశనం చేశారని.. ఛానల్స్‌ను తీసివేయడమే కాకుండా నెలవారి బిల్లులను పెంచి వినియోగదారులను దోచుకున్నారని, అలాగే ఆపరేటర్లను ఇబ్బంది పెట్టారని, కేబుల్ నెట్‌వర్క్ ఆపరేటర్లను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బండారు నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు.
- తెనాలి మండలంలోని సంగమేశ్వర స్వామి దేవస్థాన భూములను వైసీపీ నేతలు కబ్జా చేసి వారిపేరు మీదకు మార్చుకున్నారని.. రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులు వైసీపీ నేతలకు పూర్తిగా సహకరించి దేవస్థానంకు రావాల్సిన ఆదాయాన్ని గండికొట్టారని అలాగే దేవస్థానం భూములను పేదలందరికీ ఇళ్ల పేరుతో తీసుకుని అక్షరాల రూ.80 లక్షలను ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టారని దీనిపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని తెనాలికి చెందిన వై.కామేశ్వరరావు గ్రీవెన్స్‌లో నేతలను కలిసి ఫిర్యాదు చేశారు.
- తమ భూమి ఆక్రమణపై బీజీవీ కండిక్ర గ్రామస్తులు బలరామిరెడ్డి, నరసింహారెడ్డి, డి.వెంకటరెడ్డి లపై బిట్రగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా నేటికి పట్టించుకోలేదని.. రెవెన్యూ అధికారులు, పోలీసులు కబ్జాదారులు ఆక్రమించుకున్న తమ భూమిని విడిపించి న్యాయం చేయాలని నెల్లూరు జిల్లాకు చెందిన కామేపల్లి కోటయ్య విజ్ఞప్తి చేశారు.
- తన భూములను కబ్జా చేయడమే కాకుండా తనను తన కుటుంబాన్ని చంపేస్తామని రామకృష్ణ, గుర్రం సుబ్బరాయుడు లు బెదిరిస్తున్నారని వారి నుండి తమకు ప్రాణహాణి ఉందని తమకు ప్రాణ రక్షణ కల్పించి కబ్జాకు గురై భూములను విడిపించాలని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన నవీజ్ అహ్మద్ గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.
- తమకు పూర్వికుల నుండి స్థిరాస్తిగా వచ్చిన భూమిని అధికారులు లంచాలు తీసుకుని అక్రమదారులకు పాస్ పుస్తకాలు ఇచ్చారని.. వాటిని రద్దు చేసి వాస్తవాలను గుర్తించి భూమికి హక్కుదారులమైన తమకు హక్కులను కల్పించాలని గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం అమినాబాద్ కు చెందిన నభీసాహెబ్ కోరారు.
- తాము ప్రకాశం జిల్లా సీఎస్ పురం మండలం నుండి నెల్లూరు జిల్లా పొంగూరుకు బతుకుదెరువుకోసం అని వెళితే తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేశారని.. తమ వద్ద భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని కబ్జాదారుల నుండి భూమిని విడిపించి న్యాయం చేయాలని సొంపల్లి బుజ్జినారాయణ విజ్ఞప్తి చేశారు.
- టీడీపీ గెలుపు పాత్రలో భాగస్వామ్యం వహించిన రజకుల అభివృద్ధికి జీవో నెంబర్ 25 ప్రకారం రజక సంఘ కమిటీలు ఏర్పాటు చేసి తమ సంక్షేమానికి తోడ్పడాలని ఏపీ రజక ఎస్సీ సాధన సమితి అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో నేతలను కలిసి వినతి ఇచ్చి విజ్ఞప్తి చేశారు.





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 ||



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జుజ్జూరులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ధ్యేయమన్నారు. వంద రూపాయలు చెల్లించిన సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిసుందన్నారు.

## 'సాగర్' నీరు విడుదల

మాచర్ల, మహానాడు: పల్నాడు జిల్లా, మాచర్ల మండలం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్ల నుంచి నీటిని అధికారులు సోమవారం విడుదల చేశారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 64, 567 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తోంది. దీంతో అధికారులు 2 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 16,158 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 589. 80 అడుగులు, ఇది 311. 4474 టీఎంసీలకు సమానం.

# ఈ-నామ్‌లో సాంకేతిక సమస్యకు పరిష్కారం..

- ఆన్‌లైన్‌లో ఉల్లి విక్రయాల పునరుద్ధరణ
- పత్తి కొనుగోళ్ళు ప్రారంభం
- ప్రభుత్వ మార్కెటింగ్ శాఖ వెల్లడి

అమరావతి, మహానాడు:

గత వారం రోజులుగా రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో క్రయవిక్రయాలు జరుగు ఈ-నామ్ లో సాంకేతిక సమస్య కారణంగా టెండరు జరిపేందుకు ఇబ్బంది ఏర్పడిందని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ దృష్ట్యా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి టెండరు విధానంలో నెలకొన్న సాంకేతిక సమస్యను పరిష్కరించారు. మంత్రి ఆదేశాల మేరకు కర్నూలు మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్లు, వ్యాపా రస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించి, క్రయవిక్రయాలు అయిన ఉల్లిగడ్డలను వాహనాల ద్వారా త్వరగా బయటకు తరలించినట్టు అధికారులు తెలిపారు. కర్నూలు మార్కెట్ యార్డుకు సోమవారం 43,000 బస్తాల ఉల్లిగడ్డలు క్రయవిక్రయానికి వచ్చాయని, ఈ-నామ్‌లో సాంకేతిక సమస్య పరిష్కారం అవడంతో క్రయవిక్రయాలు ఆన్లైన్




పద్దతిలో జరపామని, ఆ ఉల్లిగడ్డలను త్వరగా బయటకు తరలించామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

### పత్తి కొనుగోళ్లు ప్రారంభం

ప్రభుత్వం వారి సహకారంతో కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (సి.సి.ఐ.) వారు రాష్ట్రంలో 2024-25 సీజన్ కు సంబంధించి పత్తి కొనుగోలు కొరకు రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదును ఆదివారం నుంచి ప్రారంభించినట్టు మార్కెటింగ్ అధికారులు తెలిపారు. రైతులు, వారి పంట వివరాలను నమోదు చేసుకోనవల సినదిగా అవగాహన కల్పించినట్టు తెలిపారు. సి.సి.ఐ. వారి నాణ్యత ప్రమాణాలు గల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని, రైతులు నాణ్యమైన విడి పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావలసినదిగా అధికారులు కోరారు. ఈ విషయమై మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించి రైతులకు సరైనా అవగాహన కల్పించి మద్దతు ధరకు పత్తిని సి.సి.ఐ. వారికి విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించి భారత ప్రభుత్వం ప్రకటించిన పత్తి కనీస మద్దతు ధరలు పొడవు పింజ : రూ.7521/- క్వింటాలకు, పొట్టి పింజ : రూ.7121/- క్వింటాలకు ఉన్నట్టు ఆ శాఖ అధికారులు తెలిపారు.

## లక్షల ఉద్యోగాలిచ్చే కూటమి గెలుపే

# యువత లక్ష్యం కావాలి

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు:

రాష్టంలో యువత కోసం, వారి భవిత కోసం లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తోన్న కూటమి అభ్యర్థుల గెలుపునకు యువత నిర్ణయం తీసుకోవాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు రూపంలోనే పనిచేసే కూటమి ప్రభుత్వానికి నైతికబలాన్ని అందించాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలో 10 వేలమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వారిలో సింహభాగం ఓట్లు కూటమి అభ్యర్థికి పడేలా తెలుగుదేశం కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు.

యువత మద్దతు సాధించాలని సూచించారు. సోమవారం ఎమ్మెల్యే జీవీతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వినుకొండ నియోజకవర్గ పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా తెదేపా సీనియర్ నాయకులు నల్లబోతు శ్రీనివాసరావ,



రఘుబాబు సమావేశమయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై చర్చించారు. అంతకుముందు వినుకొండలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని వారు ముగ్గురు సందర్శించారు. పలువురు పట్టభద్రుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మాట్లా డారు. ప్రభుత్వపరంగా వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలన్నీ లెక్కలు తీస్తున్నారని, త్వరలోనే వాటిని జాబ్‌క్యాలెండర్ల ప్రకారం భర్తీ చేస్తారని అన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం!

- మీ దగ్గర మిగిలితే పారబోయకండి
- మాకు ఫోన్ చేయండి... ప్లీజ్

గుంటూరు, మహానాడు: ప్రతి అన్నం మెతుకు ఎంతో విలువైనదని ఫంక్షన్లలో ఆహారం మిగిలి ఉంటే వృధా చేయవద్దని సమాచారం ఇస్తే ఆ ఆహారాన్ని మేమే మీవద్దకు వచ్చి తీసుకువెళ్లి ఆకలిగా ఉన్నవారికి పెడతామని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలోని జలాలపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ మన్నవ శ్రీప్రియ్య ఇంటి ఫంక్షన్ లో ఆహారం మిగిలిందని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో జన చైతన్య సమితి బృందం ఆదివారం రాత్రి వారి గృహం వద్దకు వెళ్లి మిగిలిన ఆహారాన్ని తీసుకువెళ్లి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాల ముందు రాత్రి 12 గంటల తరువాత ఆకలిగా ఉన్న సుమారు 100 మందికి ఆకలి తీర్చారు.



అర్ధరాత్రి సమయంలో ఎక్కడ భోజనం లేక ఎంతో మంది డబ్బులు ఉన్నా కొనుక్కుని తినే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితులలో ఆకలిగా ఉన్నవారికి ఆహారం పెట్టటం ఎంతో తృప్తినిచ్చిందని సాంబశివరావు అన్నారు. ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని సేకరించి ఆహారం దొరకని వారి కడుపు నింపటమే తమ లక్ష్యమని జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు అన్నారు.




ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి ప్రతినిధులు గుడిపూడి విజయ్ కుమార్, తరుణ్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర నేషనల్ యూత్ వాలంటీర్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు. ఆహారం మిగిలి ఉంటే 9885557987, 8886777767 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని సాంబశివరావు సూచించారు.

## బాబు భద్రతపై సర్కారు దృష్టి

### 1.44 కోట్లు కేటాయింపు

అమరావతి,మహానాడు:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఏపీలోని చంద్రబాబు నివాసం దగ్గర భద్రత, ఇతర వసతుల కోసం నిధుల విడుదలకు జీవో జారీ అయింది. రూ.1.44కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రక్షణ కోసం సోలార్ ఫెన్సింగ్



ఏర్పాటుకు రూ.21లక్షలు, నిఘా కోసం రూ.81 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుంది. సీఎం ఇంటికి వచ్చే వాహనాల తనిఖీలు, నియంత్రణ, యూవీఎస్ఎస్, హైడ్రాలిక్ బోలార్డ్స్ కోసం రూ.42 లక్షలను ఏపీ ప్రభుత్వం కేటాయించింది. చంద్రబాబునాయుడు దక్షిణ భారతదేశంలోనే అత్యంత భద్రత ఉన్న ఏకైక నాయకుడు కావడం గమనార్హం.

# కేసీఆర్..మీకు సిగ్గనిపించడం లేదా?

- డీజీపీకి ఫోన్ చేయడం షేమ్....షేమ్...
- ఆదిలాబాద్ బీజేపీ శాసనసభ్యులు పాయల్ శంకర్



ఆదిలాబాద్,మహానాడు:

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 'రేవ్' ఘటనలో తన కుటుంబాన్ని రక్షించాలంటూ ఈరోజు డీజీపీకి ఫోన్ చేసినట్లు మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. ఇదే నిజమైతే కేసీఆర్ కు ఇంతకంటే సిగ్గు చేటు మరొకటి లేదు. 10 ఏళ్ల పాలనలో పోలీసు లాఠీల దెబ్బలకు రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు విలవిల్లాడితే కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు. ప్రజా సమస్యలపై కొట్లాడిన ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు ఝుళిపించినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? పోడు భూములపై పోరాడిన గిరిజనులపై, గర్భిణీలను జైల్లో వేసినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు?

కన్న కొడుకు బినామీ సంస్థ వైఫల్యంవల్లే ఇంటర్మీడియట్ లో ఫెయిలై విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? సొంత కొడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ల ఘటనలో దళితులపై పోలీసులు దారుణానికి ఒడిగట్టినప్పుడు ఏనాడూ నోరు మెదపలేదు? ఆనాడు లేవని నోరు... ఇప్పుడెందుకు లేచింది? ఏనాడూ డీజీపికి ఫోన్ చేయని కేసీఆర్ కు తెలంగాణ ప్రజల ప్రాణాలకంటే తన కుటుంబమే ఎక్కువైందా? రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకుని, తాగి తందనాలాడితే డీజీపీకి ఫోన్ చేసి మాట్లాడటానికి సిగ్గు లేదా? తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడినని పదేపదే చెప్పుకునే కేసీఆర్ తప్పు చేసిన వాడిని దండించాలని చెప్పకుండా.... తన కుటుంబాన్ని కాపాడాలని డీజీపీకి ఫోన్ చేయడం షేమ్ షేమ్.

# మీడియా ఆత్మ పరిశీలన చేసుకోవాలి

- పాలకులకు కొమ్ముకాస్తారో ..ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తారో సమీక్షించుకోవాలి
- భవిష్యత్తులో ప్రజల ముందు దోషులుగా నిలబడతారు
- రేవంత్ కుట్రల్లో పావులుగా మారుతున్న పోలీసులు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది ఇంట్లో జరుగుతున్న కుటుంబ ఫంక్షన్ మీద పోలీసులను ప్రయోగించడం గర్హనీయం. కుటుంబంలో జరుగుతున్న శుభకార్యం మీద పోలీసులు దాడి చేస్తే రేవ్ పార్టీగా చిత్రీకరించడం దుర్మార్గం. మీడియా ఆత్మ పరిశీలన చేసుకోవాలి. పాలకులకు కొమ్ముకాస్తారో ? ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తారో సమీక్షించుకోవాలి. మీడియా పెడధోరణి వీడకుంటే భవిష్యత్తులో ప్రజల ముందు దోషులుగా నిలబడతారు. కేసీఆర్ పాలనలో దేశానికి మకుటాయమానంగా తీర్చిదిద్దిన పోలీసు వ్యవస్థను, పది నెలల పాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది.



ప్రభుత్వ పనిభారం భరించలేక పోలీసులు నిరసనకు దిగడం దేశంలోనే తొలిసారి. ఏక్ పోలీస్ విధానం అని హామీ ఇచ్చిన రేవంత్, దానిని తుంగలో తొక్కి ప్రశ్నించిన పోలీసులను సస్పెన్షన్, డిస్మిస్ చేయడం దారుణం. రైతులు, రైతు కూలీలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారిని మోసగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. 5 డీఏలకు ఒక డీఏ ఇచ్చి దీపావళి కానుక అని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ రాజ్యం అంటూ హైదరాబాద్ లో నిరసనలను నివారించేందుకు కర్ఫ్యూ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. పేదల కన్నీళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం.






# అదానీజీ.. దండం పెడతాం.. కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించండి

- బూడిదను మా ప్రజలపై రుద్దుతారా ?
- రైతు బిడ్డలు నష్టపోతున్నారు
- కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణే మా అందరి లక్ష్యం
- అవసరమైతే కాళ్లు పట్టుకుంటాం...లేదంటే పోరాటానికి దిగుతాం
- అంతేకానీ గత ప్రభుత్వంలో పాలకుల మాదిరిగా బొల్లికూతలతో కాలయాపన చేయబోం
- ముత్తుకూరు మండలంలోని అదానీ కృష్ణపట్నం పోర్టు వద్ద మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- అఖిలపక్ష నాయకులతో కలిసి పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ తో భేటీ అయిన సోమిరెడ్డి
- కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాల్సిన అవసరాన్ని సీఈఓకు స్పష్టంగా వివరించిన అఖిలపక్ష పార్టీల నాయకులు
- బీజేపీ, కాంగ్రెస్, వామపక్షాలను కలిపిన సోమిరెడ్డి

కృష్ణపట్నం,మహానాడు:

కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణకు సంబంధించి కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్‌తో చర్చలు జరిపాం. శ్రీ కృష్ణదేవ రాయల కాలంలో ప్రారంభమైన కృష్ణపట్నం పోర్టును ఈ రోజు అదానీ యాజమాన్యం మూసివేసే పరిస్థితి తేవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించాం. ఎగుమతులు, దిగుమతులును కాటుపల్లి, ఎన్నూరులకు మార్చి కాలుష్యం వెదజల్లే బొగ్గు, బూడిదను మా ప్రజలపై రుద్దుతారా అని అడిగాం. మా రైతులే పండించే బియ్యం, పత్తి, పొగాకు, ఎండుమిర్చితో పాటు చేపలు, రొయ్యలు గతంలో కృష్ణపట్నం పోర్టుకు ఒక్కరోజులోనే చేరేవి. ఇప్పుడు కాటుపల్లి, ఎన్నూరులలో వారం రోజులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటంతో పాటు పెరిగిన రవాణా ఖర్చుల భారం కూడా రైతులపైనే పడుతోంది.

కంటైనర్ టెర్మినల్ ఇక్కడి నుంచి తరలిపోయిన కారణంగా అంతిమంగా రైతు బిడ్డలు నష్టపోతున్నారు. కృష్ణపట్నం పోర్టు కోసం 6 వేల ఎకరాలు, కృష్ణపట్నం ఎస్ఈజెడ్ కోసం 8 వేల ఎకరాలు, రిలయన్స్ ప్రాజెక్ట్ కోసం 2600 ఎకరాలు, కిసాన్ సెజ్ కోసం 2300 ఎకరాలను మా రైతులు త్యాగం చేశారు.

సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత నెల 6న క్రిస్ సిటీకి శంకుస్థాపన చేయాల్సివుంది. కానీ వర్షాల కారణంగా వాయిదాపడింది. 2600 ఎకరాలతో ఏర్పాటు కాబోతున్న క్రిస్ సిటీ (కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్) కూడా పోర్టు, కంటైనర్ టెర్మినల్ ఆధారంగానే ఈ ప్రాంతానికి మంజూరయ్యాయి. క్రిస్ సిటీతో వస్తున్న ప్రధానమంత్రికి కొత్త పరిశ్రమలతో స్వాగతం పలకాల్సిందిపోయి, కంటైనర్ టెర్మినల్ మూసేశామని అదానీ చెబుతారా?

కంటైనర్ టెర్మినల్ ఇక్కడి నుంచి తరలిపోవడంతో వృత్తి నిపుణులు, పట్టభద్రుల నుంచి లారీ డ్రైవర్ల వరకు 10 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. తాత ముత్తాతలు ఇచ్చిన భూములు, గ్రామాలను ఈ ప్రాంత రైతులు కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు కోసం



త్యాగం చేస్తే మీరు కంటైనర్ టెర్మినల్ మూసేసి వారి పొట్టకొడతారా?

ఈ ప్రాంత ప్రజలు, రైతులు, రైతుబిడ్డల ప్రయోజనాల కోసం కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించమని, అదానీ కాళ్లు పట్టుకునేం



దుకైనా సిద్ధం ..లేదంటే పోరాటానికైనా వెనుకాడం.మాకు పోరాటాలు కొత్త కాదు. గతంలో అఖిలపక్షంతో కలిసి సారా వ్యతిరేక ఉద్యమం చేశాం.థర్మల్ పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పోరాడాం. 20 రోజుల సమయం ఇస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని జగదీష్ పటేల్ హామీ ఇచ్చారు.

నెల రోజులు కూడా ఎదురుచూస్తాం.ఆ తర్వాత పరిస్థితులకు అనుగుణంగా అప్పుడు కార్యాచరణ చేపడతాం. అంతే కానీ గత ప్రభుత్వంలో ఉన్న ఒక వ్యక్తిలాగా బొల్లి కూతలు కూస్తూ ఇక్కడ కంటైనర్ టెర్మినల్ ఉందని మాత్రం బుకాయించాం. వాళ్లు ధనం కోసం బతికితే,మేమంతా జనం కోసం బతుకుతాం. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరించడమే మా అందరి లక్ష్యం. అదానీ కంపెనీ గంగవరం పోర్టును పొందిన తర్వాత సెప్టెంబర్ 4న మొదటి కంటైనర్ వెజల్ స్టార్ చేసింది. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ప్రకారం కృష్ణపట్నం పోర్టు మొదటి ఫేస్ లో 4, సెకండ్ ఫేస్ లో 3 బెర్తులను కంటైనర్ టెర్మినల్ కే వాడాలి..మిగిలినవి బల్క్ కార్గోకి వినియోగించాలి. కంటైనర్ టెర్మినల్ ను మూసేసి ఆ బెర్తులను కూడా బల్క్ కార్గోకు



వినియోగించుకోవడం సరికాదు.

గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి వరకు బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు కలవవు. కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ కలవవు. సీపీఎం, సీపీఐ మా కూటమిలో లేవు. మేం ఓట్ల కోసం ప్రయత్నించడం లేదు. మా పార్టీల సిద్ధాంతాలు వేరైనా, రాజకీయంగా విబేధాలున్నా వేలాది ఎకరాలు త్యాగం చేసిన రైతుబిడ్డల ప్రయోజనాలను కాపాడటానికి అందరం ఒకే వేదికపైకి వచ్చాం. ఉద్యోగాలు కోల్పోయిన యువతకు తిరిగి ఉపాధి కల్పించడం కోసం అందరం ఐక్యంగా పోరాడుతున్నాం.

అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓతో సోమిరెడ్డితో కలిసి చర్చల్లో బీజేపీ రాష్ట్ర నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, రవీంద్రరెడ్డి, సంపత్ కుమార్, సర్వేపల్లి నియోజకవర్గ జనసేన ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, సీఐటీయూ నేత మోహన్ రావు, సీపీఐ నాయకుడు శంకర్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 29, అక్టోబర్ 2024 ||






## ఏఎన్ఆర్ జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి...

### అవార్డును ప్రదానం చేసిన అమితాబ్ బచ్చన్

మెగాస్టార్ చిరంజీవి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చేతులమీదుగా ఏఎన్ఆర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. 2024 సంవత్సరానికి ఈ అవార్డును చిరంజీవికి ప్రకటించారు. అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఎన్ఆర్ జాతీయ పురస్కారాన్ని అమితాబ్... చిరంజీవికి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవికి శాలువా కప్పి సన్మానించారు. మెగాస్టార్‌ను అమితాబ్ దగ్గరకు తీసుకొని ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి మర్యాదపూర్వకంగా అమితాబ్ బచ్చన్ పాదాలకు నమస్కరించారు.

ఈ కార్యక్రమానికి చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతో పాటు సినీ రంగానికి చెందిన పలువురు హాజరయ్యారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా నాగార్జున ఈ అవార్డును ప్రకటించారు.

## వెంకటేష్ కొత్త చిత్రానికి డబ్బింగ్ స్టార్ట్



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ఎంటర్‌టైనర్ షూటింగ్ పూర్తి కావస్తోంది. ఇప్పటికే దాదాపు 90% షూటింగ్ పార్ట్ పూర్తయింది. తాజాగా టీమ్ డబ్బింగ్ కార్యక్రమాలను ప్రారంభించింది. డబ్బింగ్ స్టూడియో నుంచి రిలీజ్ చేసిన డిలైట్ ఫుల్ వీడియో వేడుక వాతావరణాన్ని చూపిస్తోంది, వెంకటేష్‌ని అతని భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్, కుటుంబంతో పాటు అందరూ ఉత్సాహంగా కనిపించారు. వెంకటేష్ చరిష్మా, రావిపూడి హ్యూమర్‌తో ఈ మూవీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసే ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ గ్రిప్పింగ్ ట్రయాంగిల్ క్రైమ్ డ్రామాలో వెంకటేష్ ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ గా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా కనిపించనుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

## బ్రహ్మండ సినిమా పోస్టర్, టీజర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తెలుగు సినిమా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ రోజు మంత్రుల నివాస సముదాయంలో మమత ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్ పై బన్నీ రాజు హీరోగా ఒగ్గు కళాకారుల జీవన నేపథ్యంలో నిర్మించిన "బ్రహ్మండ" సినిమా టీజర్ ను ఆయన రిలీజ్ చేశారు.అనంతరం, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక, గ్రామీణ కళాకారుల జీవితాల నేపథ్యంలో అరుదుగా సినిమాలు వస్తుంటాయి.. తెలంగాణ సంస్కృతిక నేపథ్యం, జానపదాలపై సినిమాలు రావల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటికి, ఇప్పటికి ఒగ్గుకళ గ్రామీణ ప్రజలను అలరిస్తుంది.

గ్రామీణ కళారూపాలు అంతరించిపోతున్నాయని ఆందోళన పడుతున్న ఈ సందర్భంలో ఒగ్గు కళాకారుల కథాంశంగా.. "బ్రహ్మండ" తీయడం గొప్ప విషయం.. ఈ సినిమా మంచి విజయం సాధించాలి, గ్రామీణ కళల్ని ఈ తరానికి తెలియజేయాలని మనస్పూర్తిగా ఆశిస్తూ.. "బ్రహ్మండ" సినిమా బ్రహ్మండగా ఆడాలని





ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినిమా నిర్మాత దాసరి సురేష్, దర్శకుడు రాంబాబు, హీరో బన్నీ రాజుతో పాటు ఇతర తారాగణం పాల్గొన్నారు.



## 'కంగువ' డబ్బు కోసం చేసిన సినిమా కాదు - హీరో సూర్య

హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

'కంగువ' సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. వైజాగ్ లో కంగువ మెగా ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

హీరో సూర్య మాట్లాడుతూ – వైజాగ్ కంగువ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఘంటా శ్రీనివాసరావు మాకు ఎంతో సపోర్టివ్ గా ఉంటూ వస్తున్నారు. ఆయనకు మా కృతజ్ఞతలు చెబుతున్నాం. వైజాగ్ తో మాకు ఎంతో అనుబంధం ఉంది. మా నాన్నగారి సినిమాల షూటింగ్ విశాఖలో జరిగినప్పుడు మేము వచ్చేవాళ్లం. అప్పటినుంచి వైజాగ్‌తో అనుబంధం కొనసాగుతోంది. నేను కంగువ లాంటి బిగ్ మూవీ చేసేందుకు నా వైఫ్ జ్యోతిక సపోర్ట్ ఎంతో ఉంది. మా యూనిట్ లోని మూడు వేల మంది జీవిత భాగస్వాములు కూడా తమ కుటుంబాలను ఏ లోటు లేకుండా చూసుకోవడం వల్లే మేము రెండేళ్ల పాటు కంగువ లాంటి భారీ పాన్ ఇండియా మూవీ చేయగలిగాం. అందుకు ఆ గొప్ప మహిళలు అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. నాకు తెలుగు ఇండస్ట్రీలో రామ్ చరణ్, అల్లు అర్జున్, మహేశ్ బాబు, ప్రభాస్ లాంటి మంచి మిత్రులు దొరకడం సంతోషంగా ఉంది. కంగువ సినిమా డబ్బు కోసం చేసింది కాదు మీ అందరికీ ఒక గొప్ప సినిమా ఇవ్వాలని చేసిన ప్రయత్నం. థియేటర్ లో గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇచ్చేలా కంగువ ఉంటుంది. నవంబర్ 14న థియేటర్స్ లో కంగువ చూసి మా ప్రయత్నానికి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.



## 'మట్కా'లో ఘోష్ మస్కా

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14 న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్, సెకండ్ సింగిల్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమాలో ప్రతి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. చిల్లా అప్పల రెడ్డి గా అజయ్ ఘోష్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. కథలో అజయ్ ఘోష్ క్యారెక్టర్ చాలా కీలకంగా ఉండబోతోంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్.

## కుటుంబ భావోద్వేగాలతో కూడిన అద్భుతమైన చిత్రం లక్కీ భాస్కర్ : కథానాయిక మీనాక్షి చౌదరి

వైవిద్యభరితమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస విజయాలను ఖాతాలో వేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమైంది. దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక మీనాక్షి చౌదరి, చిత్ర విశేషాలను పంచుకున్నారు.



**లక్కీ భాస్కర్ ప్రయాణం ఎలా సాగింది? సితార సంస్థలో పనిచేయడం ఎలా ఉంది?**

గుంటూరు కారం తర్వాత సితార ఎంటెర్టైన్మెంట్స్ లో ఇది నా రెండో సినిమా. ఈ మంచి సినిమాలో భాగం కావడం నాకు సంతోషంగా ఉంది. సితార సంస్థ నన్ను కుటుంబసభ్యురాలిలా చూస్తుంది. ఈ అవకాశమిచ్చిన చినబాబుకి, వంశీకి కృత్ఞతలు. దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరితో కలిసి లక్కీ భాస్కర్ చేయడం అనేది మంచి అనుభూతి. నటీనటులు కానీ, సాంకేతిక నిపుణులు కానీ ఇందులో ఎందరో యువ ప్రతిభావంతులు ఉన్నారు. బాగా ప్రిపేర్ అయ్యి ఈ సినిమాని ప్రారంభించడం గొప్ప విశేషం. అందువల్ల నాది, దుల్కర్ ది తెలుగు మాతృభాష కానప్పటికీ మేము ఒక్కరోజు కూడా ఇబ్బందిపడలేదు. దుల్కర్ సల్మాన్ గొప్ప నటుడు. అలాగే మంచి మనిషి. ఆయనతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది.

**మధ్యతరగతి భార్యగా, తల్లిగా ఈ సినిమాలో నటించారు.. పాత్ర కోసం ఏమైనా హోంవర్క్ చేశారా?**

డబ్బు కారణంగా మధ్యతరగతి మనిషి జీవితంలో, అతని కుటుంబంలో ఎలాంటి మార్పులు వచ్చాయనే దాని చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నేను మొదటిసారి తల్లి పాత్ర పోషించాను. ఇది నాకు కొంచెం ఛాలెంజింగ్ గా అనిపించింది. నా చిన్నప్పుడు మా అమ్మ ఎలా ఉండేదో తెలుసుకొని, అందుకు తగ్గట్టుగా పాత్రలో ఒదిగిపోయాను. ఇందులో నేను పోషించిన సుమతి పాత్ర ప్రేక్షకులకు చేరువవుతుందనే నమ్మకం ఉంది.

**కెరీర్ స్టార్టింగ్‌లో తల్లి పాత్ర చేయడం రిస్క్ అనిపించలేదా?**

మొదటి నుంచి నా ఆలోచన ఏంటంటే మంచి కథలు చేయాలి, మంచి టీంతో పని చేయాలి. వయసుకు తగ్గ పాత్రలే చేయాలనే పరిమితిని నటులు పెట్టుకోకూడదు. ఒకే తరహా పాత్రలు చేస్తే నటీనటులకు కాదు, ప్రేక్షకులకు కూడా బోర్ కూడా కొడుతుంది. అందుకే నటిగా పాత్రల ఎంపికలో వైవిద్యం చూపించాలని అనుకుంటున్నాను. అందుకు తగ్గట్టుగానే సినిమాలను ఎంచుకుంటున్నాను.

**సుమతి పాత్ర ఎలా ఉండబోతుంది?**

భాస్కర్ దగ్గర ఏమీ లేనప్పుడు తనని తనగా ఇష్టపడుతుంది సుమతి. ప్రేమను పంచే కుటుంబం, బ్రతకడానికి అవసరమైనంత డబ్బు ఉంటే చాలు అనుకునే స్వభావం తనది. అయితే దురాశ, డబ్బు కారణంగా భాస్కర్-సుమతి మధ్య ఏం జరిగింది అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమాతో నాకు నటిగా మంచి గుర్తింపు వస్తుందని, మరిన్ని మంచి కథలు వస్తాయని భావిస్తున్నాను.

**కథ విన్న తర్వాత మొదట మీకు ఏమనిపించింది?**

బ్యాంకింగ్ నేపథ్యంలో కొన్ని సిరీస్ లు వచ్చాయి. కానీ కుటుంబ భావోద్వేగాలను ముడిపెడుతూ వెంకీ అట్లూరి గారు ఈ కథ రాసిన విధానం నాకు బాగా నచ్చింది. ఎమోషన్స్ తో కూడిన ఒక బ్యూటిఫుల్ జర్నీ ఈ మూవీ. అలాగే నా పాత్ర కూడా నాకు బాగా నచ్చింది.

## "క" సినిమాలో థ్రిల్లింగ్ కంటెంట్, సర్ ప్రైజింగ్ క్లైమాక్స్ చూస్తారు

### - హీరో కిరణ్ అబ్బవరం

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "క" సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. లేటెస్ట్ ఇంటర్వ్యూలో "క" సినిమా హైలైట్స్ తో పాటు ఈ చిత్రంలో నటించిన ఎక్సిపీరియన్స్ తెలిపారు హీరో కిరణ్ అబ్బవరం.

– క సినిమా టైటిల్ జస్టిఫికేషన్ నా పేరు కాదు టైటిల్ అలా కుదిరింది. క ఏంటి, ఈ మూవీ కథ ఏంటి అనేది మీకు మూవీ క్లైమాక్స్ లో రివీల్ అవుతుంది. దర్శకులు సందీప్, సుజీత్ ఈ కథ చెప్పినప్పుడు నెక్స్ ఏం జరుగుతుంది అనేది ఊహించలేకపోయాను. నేను ఇలా జరుగుతుందేమో అనుకుంటే మరో ట్విస్ట్ వచ్చింది. ఇలాంటి పాయింట్ తో 70వ దశకం నేపథ్యంలో కొత్తగా మూవీ ప్లాన్ చేసుకోవచ్చు అనే ఫీలింగ్ కలిగింది. దర్శకులు చెప్పిన షాట్ మేకింగ్ కూడా కొత్తగా అనిపించింది. ప్రేక్షకులు ఈ కథను తప్పకుండా బాగా రిసీవ్ చేసుకుంటారని నమ్మాం.



– క మూవీ క్లైమాక్స్ ను కొత్తగా చెప్పడానికి ప్రయత్నించాం. ఇలాంటి క్లైమాక్స్ తో ఇంతవరకు మూవీ రాలేదు. అందుకే కొత్తదనం మీరు ఫీల్ కాకుంటే నేను సినిమాలు చేయను అనే బోల్డ్ స్టేట్ మెంట్ ఇచ్చాను. చాలామంది కాంతార, విరూపాక్ష మూవీస్ తో క సినిమాను పోలుస్తున్నారు. కానీ అలా ఏమాత్రం ఉండదు. ఇదంతా సైకలాజికల్ గా వెళ్తుంది. డివోషనల్ పాయింట్స్ ఉండవు. ఎవరు ఏంటి ఎక్కడ అనే సస్పెన్స్ తో మూవీ సాగుతుంది. ప్రతిసారీ ఎవరు ఏంటి ఎక్కడ అనే మూడు పాయింట్స్ ప్రేక్షకుల్ని ట్రిగ్గర్ చేస్తుంటాయి. సస్పెన్స్ థ్రిల్లర్ కాబట్టి ఫస్ట్ డే సినిమా చూసిన వాళ్లు ట్విస్ట్ లు సోషల్ మీడియా ద్వారా రివీల్ చేస్తారేమో అనే భయం మాలో ఉంది. అయితే మీడియా ఫ్రెండ్స్ అంతా ట్విస్ట్ లు బాగున్నాయని పాజిటివ్ రివ్యూస్ ఇస్తారని ఆశిస్తున్నాం.

– నా గత రెండు చిత్రాల విషయంలో ప్రేక్షకులు నిరాశకు లోనయ్యారు. క సినిమా కంటెంట్ ట్రీట్ మెంట్ కొత్తగా ఉంటుంది. అందుకే పదే పదే మా మూవీ ఫ్రెష్ గా ఉంటుందని చెబుతున్నాం. స్క్రీన్ మీద సినిమా చూస్తున్న ప్రేక్షకుడు వీళ్లు కొత్తగా ప్రయత్నించారు అనే ఫీల్ అవుతారు. రస్టిక్ గా మూవీ ఉంటుంది. ఫైట్స్, పాటలు ఉంటాయి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144